మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 18.08.2026 | సంపుటి : 01 | సంచిక : 229 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 18.08.2026 | Volume : 01 | Issue :229 | Pages : 12 | Cost : 2/- |







## విద్య, వైద్య రంగాలకు
# అత్యంత ప్రాధాన్యం

● ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి ● విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది ● ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం ● గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు ● వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం ● కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ ● సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 17 :** తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు.తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు

మిగతా2లో...

## కళ్యాణ,షాదీముబారక్
# కొనసాగుతుంది

● గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు ● అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి ● దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం

మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



**హైదరాబాద్,ఆగస్టు 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్‌కు

మిగతా2లో...

## 22ఎ భూములపై
# ఆందోళన వద్దు

● అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది ● అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం ● నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం ● టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి ● ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం ● మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి వివరణ



**హైదరాబాద్,ఆగస్టు 17 :** ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ

మిగతా2లో...

## తెలంగాణలో సర్ జాబితా విడుదల

- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల




2లో



## సుప్రీంలో రాహుల్‌కు ఊరట

- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణ నిలిపివేత

**న్యూఢిల్లీ,ఆగస్టు 17 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో

మిగతా2లో...

## డబ్బులు దండుకోవడానికే
# నిషేధిత జాబితా

- ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా
- మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్టు 17 :** రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ..

మిగతా2లో...

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు
# తొలి విమానం రాక

- ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఆగస్టు 17 :** భోగాపురం అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ప్రారంభం కావడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మిగతా2లో...

## జహీరాబాద్
# పారిశ్రామిక స్మార్ట్ సిటీ

2 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 17 :** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల

మిగతా2లో...

## జార్ఖండ్ జంగ్.. 23వ రోజుకు
# విద్యార్థి ఆందోళన

సీఎం సోరెన్, రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మల దహనం

ఇక వ్యూహం మార్చుకుంటామన్న విద్యార్థి నేతలు

సర్కార్ దిగిరాకపోతే.. సీఎం రాజీనామాకే డిమాండ్

20న ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి పిలుపు

డిమాండ్లు నెరవేరుస్తారా.. రాజీనామా చేస్తారా

జార్ఖండ్ సీఎంకు విద్యార్థుల హెచ్చరిక..

హేమంత్, రాహుల్, తేజస్వీ యాదవ్ దిష్టిబొమ్మల దగ్ధం



2లో

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు.

టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి. 2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి.. నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు.మంత్రులు దామోదర రాజనర్సిం హ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ,షాదీముబారక్ కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎలాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాల ని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియ డం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బు లు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నా రు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమిషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమిషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ÷ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ం నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాల యాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కమిషన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కమిషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టి న వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు .

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

**హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు.

ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రరాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ సుప్రీంలో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం రాక

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. చరిత్రాత్మక ఘట్టానికి భోగాపురం వేదికైందన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి తొలి ఇండిగో విమానం భోగాపురం విమానాశ్రయానికి చేరుకుందన్నారు. తొలి విమానం రాకతో ఏపీ.. కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. రాష్ట్రంలో కొత్త అవకాశాలకు బాటలు వేస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. యువత ఆశలు, ఆకాంక్షలకు ఈ విమానాశ్రయం రెక్కలు తొడుగుతుందని.. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చరిత్రాత్మక కొత్త ఆరంభమని.. ఉత్తరాంధ్రకు కొత్త గేట్‌వేగా అవతరించనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఏపీ కొత్త శకానికి నాంది పలికిందని సీఎం వెల్లడించారు.

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల పక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ జంగ్.. 23వ రోజుకు విద్యార్థి ఆందోళన

**రాంచి :ఆగస్టు 17:** జేపీఎస్‌సీ-జేఎస్ఎస్‌సీ విద్యార్థుల నిరసనలు ఆదివారంతో 23వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థులు తమ నిరసనల వ్యూహాన్ని మార్చుకుంటున్నట్టు ప్రకటించారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సీఎం హేమంత్ సోరెన్ రాజీనామాను కోరుతామని హెచ్చరించారు. అంతే కాకుండా ఆగస్టు 20న సీఎం ఇంటికి మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. దీంతో నిరసనలు మరో మలుపు తిరిగాయి. ఆగస్టు 10న నిర్వహించిన అసెంబ్లీ మార్చ్‌లో విద్యార్థులపై పోలీసులు వాటర్ కానన్లు, టియర్ గ్యాస్ వినియోగించడంతో పాటు లాఠీ చార్జ్ చేయడంతో అప్పటి నుంచే నిరసనలు మరింత ఉధృతంగా మారాయి. ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న వారిలో ఒకరైన పియూష్ సింగ్ మాట్లాడుతూ స్టూడెంట్లు నాలుగు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినట్టు చెప్పారు.జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ పరీక్షను రద్దు చేయడం, జేపీఎస్‌సీ 11వ, 13వ పరీక్షలను రద్దు చేయడంతో పాటు టీడీపీఎల్ సంస్థతో సంబంధం ఉన్న అన్ని పరీక్షలను రద్దు చేసి ప్రస్తుతం జరుగుతున్న విచారణలను సీబీఐకి అప్పగించాలని కోరుతున్నారని వెల్లడించారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఆగస్టు 20న అసలు సినిమా ఉంటుందన్నారు. సీఎం రాజీనామాను కోరుతామని హెచ్చరించారు. అయితే జేపీఎస్‌సీకి సంబంధించిన మూడు పరీక్షలను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సీజీఎల్ కు సంబంధించిన పరీక్షను రద్దు చేయడం కుదరదని.. అది కోర్టుల పరిధిలో ఉందని ఓ మంత్రి పేర్కొన్నారు. సీఎం ఇల్లు ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

# కోడె వేలంలో పోటాపోటీ.. రూ.18,500కు ఫైనల్



ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 17సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కోడె వేలం పాట ఆసక్తికరంగా సాగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు వేలం ప్రక్రియ ప్రారంభమైంది. పంచాయతీ కార్యదర్శి రాహుల్ నిర్ణయించిన రూ.5 వేల కనీస ధరతో వేలం మొదలైంది. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి రూ.500 డిపాజిట్ తీసుకున్నారు. వేలం ప్రారంభమైన అనంతరం పలువురు ఆసక్తిదారులు కోడెను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. ఒక్కోసారి ధర పెంచుతూ వేలం కొనసాగించారు. చివరకు పారిగాం గ్రామానికి చెందిన ఎకొన్కర్ దేవురావు అత్యధికంగా రూ.18,500 ధరను ప్రకటించి విజేతగా నిలిచారు. దీంతో కోడెను రూ.18,500కు దేవురావు దక్కించుకున్నారు. వేలం ప్రక్రియ పూర్తయిన అనంతరం పంచాయతీ అధికారులు నిబంధనల మేరకు కోడెను విజేత ఎకొన్కర్ దేవురావుకు అప్పగించారు. వేలంలో పాల్గొన్న వారిలో విజేత మినహా మిగతా వ్యక్తులు చెల్లించిన రూ.500 డిపాజిట్ మొత్తాన్ని తిరిగి అందజేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. పంచాయతీ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వేలం ద్వారా గ్రామపంచాయతీకి రూ.18,500 ఆదాయం సమకూరింది.

# మంథని ప్రజావాణికి స్పందన కరవు





మంథని నియోజకవర్గం, ఆగస్టు 17, ప్రజావాణి:మంథని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. ప్రచారం లేకపోవడం కార్యక్రమానికి శాపంగా మారిందని తెలుస్తోంది. అధికారులు హాజరైనప్పటికీ ప్రజలు పరిమిత సంఖ్యలోనే రావడంతో కార్యాలయం వెలవెలబోయింది. సమస్యలపై వినతిపత్రాలు సమర్పించేందుకు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. నోడల్ అధికారిగా ఎంపీడీవో శ్రీజారెడ్డి వ్యవహరించారు. తహశీల్దార్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# దుబ్బపల్లిలో స్మాల్స్కేల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలి: సర్పంచ్ కృష్ణవేణి



మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజావాణి:మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో స్మాల్స్కేల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి కోరారు. సోమవారం మంథని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. అలాగే గ్రామంలో 50 ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు.

# గొల్లగూడెం డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం



మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజావాణి:మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ప్రాంత ప్రజలు డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పాలకవర్గం దృష్టికి రావడంతో, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డి ఎం ఎస్ టి నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయించి గొల్లగూడెం ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,యేల్లంకి వంశీధర్, నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పునరుద్ధరించాలని బీఆర్ఎస్ వినతి

- ఎమ్మార్వో కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల నిరసన



వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 17, ప్రజావాణి: రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద మహిళలకు, ఆడపడుచులకు అందించే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని, లక్ష రూపాయల సహాయాన్ని నిలిపివేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని, హైకోర్టు స్టేను వెకేట్ చేయించి పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆడపడుచులను, ప్రజలను సమీకరించి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# వర్షాలు లేక కన్నీరు కారుస్తున్న గార్ల పెద్ద చెరువు





మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 17(ప్రజా వాణి )వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో మహబూబాబాద్ జిల్లా,గార్ల పెద్ద చెరువు నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయి వెలవెలబోతోంది.ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువు నేడు నీటి కోసం ఎదురుచూస్తున్న దుస్థితికి చేరుకుంది.చెరువు పరిసరాల్లోని భూములు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతన్నకు ప్రకృతి అనుకూలిస్తేనే పంట పండుతుంది.కానీ ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేయడంతో సాగు పరిస్థితులు కష్టంగా మారుతున్నాయి.చెరువలు నిండకపోవడం,భూగర్భ జలాలు పడిపోవడం రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది."దేవుడు ఉండి కూడా రైతుల కష్టాలను చూడలేకపోతున్నాడా?" అనే ఆవేదన రైతుల హృదయాల్లో వ్యక్తమవుతోంది.పంట కోసం ఆశగా పొలాన్ని చూస్తున్న రైతు కళ్లలో ఇప్పుడు వాన కోసం ఎదురుచూపే కనిపిస్తోంది.అయ్యా వాన దేవుడా ఇప్పటికైనా కనికరించు!గార్ల పెద్ద చెరువును నీటితో నింపు, రైతుల పొలాలను పచ్చగా మార్చు,రైతన్న కష్టాలను తొలగించి వారి కుటుంబాల్లో ఆనందం నింపు.వర్షాలు సమృద్ధిగా కురిసి గార్ల పెద్ద చెరువు నిండాలని, రైతుల బోర్లు, బావుల్లో నీరు సమృద్ధిగా చేరాలని, పంటలు పండించి రైతుల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు చూడాలని స్థానిక ప్రజలు,రైతులు ఆకాంక్షిస్తున్నారు."చెరువు నిండితే రైతు బతుకు నిండుతుంది.రైతు బతుకు నిండితే గ్రామం పచ్చగా మారుతుంది."వరుణ దేవుడు కరుణించి గార్ల పెద్ద చెరువును నింపాలని, రైతన్నకు మంచి రోజులు రావాలని ప్రతి ఒక్కరం ఆశిద్దాం.

# రేవంత్ సర్కారు కక్షసాధింపు ధోరణితో పనిచేస్తోంది

- పరకాలలో సీఎం సభతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: చల్లా ధర్మారెడ్డి
- కేసీఆర్ చేసిన పనులకు రంగులు వేసుకుని గొప్పలు చెప్పుకుంటున్నారు: వినయ్‌భాస్కర్





ప్రజావాణి ఆగస్టు 17హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో పాలన సాగిస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు.పరకాలలో సీఎం సభ నిర్వహించినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని ధర్మారెడ్డి విమర్శించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి మాట్లాడలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు వేసి, తామే చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఆరోపించారు. ప్రజాధనాన్ని వృథా చేస్తూ 'ప్రజాపాలన' పేరుతో సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు.రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉంచలేని అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ మిగిలిందని ధర్మారెడ్డి అన్నారు. పరకాల ఎమ్మెల్యే పేరు కూడా సీఎం సభలో సరిగా ప్రస్తావించలేకపోయారని వ్యాఖ్యానించారు. నీటి సమస్యలపై అవగాహన లేని మంత్రులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.కేసీఆర్ కుటుంబంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని, రాజకీయ విమర్శలు విధానాలపైనే ఉండాలని ధర్మారెడ్డి అన్నారు. అక్కంపేట గ్రామాన్ని ఇప్పటికైనా రెవెన్యూ గ్రామంగా మార్చారా? లేదా? అనే విషయాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారుపరకాలలో ఇంటిగ్రేటెడ్ వెజ్--నాన్ వెజ్ మార్కెట్, దామెర చెరువు సుందరీకరణ పనులను పూర్తి చేయడంపై ఎమ్మెల్యేకు శ్రద్ధ లేదని ఆరోపించారు. సీఎం పర్యటన సందర్భంగా చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించి వారిని ఇబ్బందులకు గురిచేశారని, వారి కోసం నిర్మిస్తున్న కాంప్లెక్స్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వానికి సోయి లేదని విమర్శించారు. సభకు రావాలని మహిళా సంఘాలపై ఒత్తిడి తెచ్చారని, రాకపోతే జరిమానా విధిస్తామని బెదిరించారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రారంభిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. చేయని పనులకు రంగులు వేసుకుని అభివృద్ధిగా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు.తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ సామాజిక న్యాయం చేశారని వినయ్‌భాస్కర్ అన్నారు. వివిధ సామాజిక వర్గాలకు అవకాశాలు, పదవులు కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో సామాజిక న్యాయం ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు తాము వెంటనే స్పందించకుండా మౌనంగా ఉంటున్నామని, అందుకు తమకు మాటలు రావడం కాదని అన్నారు. అన్ని పార్టీల్లో తిరిగి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డి. తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు తెలంగాణలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వినయ్ భాస్కర్ హెచ్చరించారు. ORR విషయంలో గతంలో రైతులను రెచ్చగొట్టింది కాంగ్రెస్ నేతలేనని ఆరోపిస్తూ.. ఇప్పుడు ఆ ప్రాజెక్టును తామే తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సీఎం, మంత్రులు అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు.

# ఎన్ఏసీ సెంటర్‌కు భూమి పూజకు ఏర్పాట్లు

- ఈనెల 19న ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా శంకుస్థాపన
- రూ.20 కోట్లతో శాశ్వత భవనం.. సర్వే నంబర్ 991లో 2.20 ఎకరాల కేటాయింపు





మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజావాణి:మంథని పట్టణంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) సెంటర్ శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 19న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్ఏసీ సెంటర్ కోసం సర్వే నంబర్ 991లో 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. సుమారు రూ.20 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. నిర్మాణ రంగానికి అవసరమైన నైపుణ్య శిక్షణను యువతకు అందించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఈ కేంద్రం కీలకంగా మారనుంది.భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి స్థలాన్ని సిద్ధం చేయడం, వేదిక ఏర్పాటు, ఇతర మౌలిక ఏర్పాట్లను అధికారులు చేపడుతున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి 'ప్రజావాణి'లో సిపిఎం డిమాండ్ల జోరు!

- ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పార్కులు, క్రీడా మైదానాలు నిర్మించాలి.
- చిరు వ్యాపారులకు అండగా షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టించాలి.
- ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు తప్పవు: సిపిఎం హెచ్చరిక.



కేసముద్రం ఆగష్టు 17.ప్రజావాణి.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సుదీర్ఘ కాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సిపిఎం పార్టీ మండల కమిటీ అధికారులను కోరింది. మండల కేంద్రంలో మొదటిసారిగా నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజావాణి ప్రత్యేక అధికారికి సిపిఎం బృందం ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ, కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గతంలో రెవెన్యూ అధికారులు గుర్తించిన ప్రభుత్వ భూములను అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాలను ప్రజల ఉపయోగం కోసం మినీ పార్కులుగా, యువత కోసం క్రీడా మైదానాలుగా మరియు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల కోసం వినియోగించి పట్టణ రూపురేఖలను మార్చాలని కోరారు.

ప్రజల సౌకర్యాలకై పట్టుబట్టిన సిపిఎం.

పట్టణ ప్రజల మరియు ప్రయాణికుల అవసరాలను గుర్తిస్తూ సిపిఎం కమిటీ పలు కీలక డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

బస్ షెల్టర్ ఏర్పాటు:

జ్యోతిబాపూలే సెంటర్‌లో ప్రయాణికుల నీడ కోసం తక్షణమే బస్ షెల్టర్ నిర్మించాలి.

పబ్లిక్ టాయిలెట్స్:

పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మహిళలు, ప్రజల సౌకర్యార్థం ఆధునిక సులాబ్ కాంప్లెక్స్‌లను నిర్మించాలి.

చిరు వ్యాపారులకు పునరావాసం:

రోడ్ల విస్తరణ వల్ల ఉపాధి కోల్పోయిన పేద చిరు వ్యాపారులు, చేతి వృత్తిదారుల కోసం ప్రత్యేకంగా షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించి వారికి జీవనోపాధి కల్పించాలి.మొదటిసారి జరుగుతున్న ప్రజావాణిపై ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయని, అధికారులు సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని వెంకన్న కోరారు. ఒకవేళ అధికారులు నిర్లక్ష్యానికి తావీయకుండా తక్షణమే సమస్యలపై పరిష్కరించాలని వారు కోరారు.ఈ వినూత్న ప్రజా పోరాట వినతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, నీరుటి జలంధర్, అల్పుగొండ సావిత్ర, బండి దర్గయ్య, నిమ్మల ఉప్పలయ్య తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# బీఆర్ఎస్‌కు షాక్.. ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన యూత్ సభ్యులు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 17పెద్దపల్లి పట్టణంలోని బండారికుంట 19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, తన యూత్ సభ్యులతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మహమ్మద్ షఫీ మాట్లాడుతూ.. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పనిచేసేందుకు తాము ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఆయనతో పాటు నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్‌ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్‌పాషా, నవీద్, హజార్ తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి, నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ భవిష్యత్తుతో చెలగాటమా?

- 'స్కిల్ యూనివర్సిటీ' అనుసంధానం పేరుతో ప్రభుత్వ సాంకేతిక విద్యను బలహీనపర్చొద్దు.
- జీవో 97ను వెనక్కి తీసుకోవాలి.. లాటరల్ ఎంట్రీని కొనసాగించాలి.
- కేసముద్రంలో విద్యార్థుల గళం.. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం.



**కేసముద్రం ఆగస్టు 17,ప్రజావాణి.** పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తున్న పాలిటెక్నిక్ వ్యవస్థపై తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో అనుసంధానం చేయొద్దని,జీవో నంబర్ 97ను వెంటనే ఉపసంహ రించుకోవాలని, లాటరల్ ఎంట్రీ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.జీవో 97కు వ్యతిరేకంగా సోమవారం కేసముద్రం మున్సిపాలిటీలోని బ్రహ్మంగారి గుడి సెంటర్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి బ్రహ్మంగారి గుడి సెంటర్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**పాలిటెక్నిక్ అంటేనే పేద విద్యార్థులకు మెట్లబాట.**

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు వెలుగు శ్రావణ్, పట్ల మధు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యలో అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ఇవి ఉన్నత విద్య, ఉపాధి వైపు వెళ్లేందుకు కీలక వేదికలుగా ఉన్నాయని పేర్కొన్నారు.ఇలాంటి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం.. కొత్త విధానాల పేరుతో దాని నిర్మాణంలో మార్పులు తీసుకురావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కళాశాలలకు అవసరమైన అధ్యాపకులను నియమించడం, ఆధునిక ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం, వర్క్‌షాప్‌లను అభివృద్ధి చేయడం, హాస్టళ్లను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

**లాటరల్ ఎంట్రీ.. విద్యార్థులకు కీలక అవకాశం.**

పాలిటెక్నిక్ పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం కల్పించే లాటరల్ ఎంట్రీ విధానం కొనసాగాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ అవకాశం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సాంకేతిక విద్యను కొనసాగిస్తూ ఇంజినీరింగ్ డిగ్రీ వైపు వేగంగా వెళ్లే అవకాశం ఉందన్నారు. లాటరల్ ఎంట్రీ రద్దు చేస్తే ఇప్పటికే పాలిటెక్నిక్‌లో చేరిన, చేరబోయే విద్యార్థులపై అదనపు సమయం, ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా విధానాల్లో మార్పులు తీసుకొచ్చే ముందు వాటి ప్రభావాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, విద్యారంగ నిపుణులతో చర్చించాలని కోరారు.

**ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాల్సిందే.**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు తగిన నిధులు కేటాయించి మౌలిక వసతులను మెరుగుపరచాలని నాయకులు డిమాండ్ చేశారు. అధ్యాపకుల కొరతను పరిష్కరించడంతోపాటు ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టల్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయకుండా పీపీపీ విధానం వైపు వెళ్లడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులపై ఎలాంటి ప్రభావం పడుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల భవిష్యత్తు, విద్యార్థుల విద్యా అవకాశాలపై ప్రభుత్వం బహిరంగంగా వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**జీవో 97పై స్పష్టత ఇవ్వాలి.**

జీవో నంబర్ 97లోని అంశాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తిగా వెల్లడించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించవద్దని, ఉద్యోగుల విలీనం వంటి చర్యలు చేపట్టవద్దని కోరారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుసంధానం చేసే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, లాటరల్ ఎంట్రీ విధానాన్ని కొనసాగించాలని స్పష్టం చేశారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై నిర్ణయం.. విద్యార్థులను పక్కన పెట్టి ఎలా?.**

విద్యా విధానంలో మార్పులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయని, అలాంటి కీలక నిర్ణయాలపై విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యను మరింత నాణ్యంగా, అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, జీవో 97ను పునఃపరిశీలించి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థి సంఘాలతో విస్తృత స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇది కేవలం ఒక జీవోపై వ్యతిరేకత కాదు.. తమ విద్యా భవిష్యత్తుపై విద్యార్థులు వినిపిస్తున్న గళం. ఆ గళాన్ని ప్రభుత్వం వినాలి.. నిర్ణయం తీసుకునే ముందు వారి భవిష్యత్తును ముందుపెట్టాలి అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి శరత్, మేక వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాకేష్, గోర్కటి అఖిల్, ప్రణదీప్, మహంకాళి చరణ్, జి. సాగర్, రోహిత్, అశ్వంత్, ప్రవళిక, హర్షిత, సాక్షిక, నవ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రావణ మాసం సందర్భంగా దేవాలయాల వద్ద పారిశుధ్య పనులు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజావాణి:** పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బోయిని పేటలో గల బలవీర హనుమాన్ దేవాలయం, కాళీ అమ్మవారు దేవాలయం మరియు నాగులమ్మ దేవాలయాలకు తరలివస్తున్నారు.భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయాల ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను తొలగించి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు.మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రావణ మాసంలో దేవాలయాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, యేల్లంకి వంశీధర్, నాయకులు పోతరబోయిన క్రాంతి కుమార్, లైశెట్టి రాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి మేళ్ళచెర్వు సురేష్

- సీపీఐకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో సీపీఐకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. వార్డుకు చెందిన మేళ్లచెర్వు సురేష్ సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ నాయకులు అక్కినేపల్లి దేవయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు భూక్యా సురేష్ నాయక్ సమక్షంలో మేళ్ల చెర్వు సురేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ ప్రాంతం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగేందుకు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మరికొందరు నాయకులు, కార్యకర్తలు ఈ నెల చివరి వారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

- బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడలో భారీ ధర్నా







**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నాలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు, ఆటంకాలు లేకుండా యధావిధిగా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దినపత్రిక కథనానికి కలెక్టర్ స్పందన.





ప్రజావాణి

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

చెరువు పక్కన భారీ గొయ్యి తో ప్రమాదం

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని పెద్ద చెరువు మొదటి తూము పక్కన భారీ గొయ్యి ఏర్పడినది ఈ విషయాన్ని గుంజపడుగు గ్రామ ఉపసర్పంచ్ ఎల్కలక్ష్మి సదానందం పౌర సమాచార సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎలుక సదానందం బిజెపి మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్లు ప్రజావాణి దినపత్రిక దృష్టికి తీసుకువెళ్లగా ప్రజావాణి దినపత్రికలో సోమవారం నాడు ప్రచురితమైన చెరువు పక్కన భారీ గొయ్యి తో ప్రమాదం కథనానికి కలెక్టర్ స్పందించి అధికారులను సోమవారంనాడు పంపించి నాడు అధికారులు తాత్కాలికంగా గొయ్యిని పూడ్చడం జరిగింది పంటకాలం ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడతామని ఈ పనికి సంబంధించి ఐదు లక్షల నిధులు మంజూరు అయినాయని ఇరిగేషన్ డి ఈ తెలిపారు గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మి సదానందం బిజెపి మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ సదానందములు మరియు గ్రామ ప్రజలు చెరువు నుండి ప్రమాదం తప్పించినందుకు ప్రజావాణి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు

# పత్తిపాక పెద్దగుట్ట క్రషర్ ఏర్పాటు జరగకుండా చూడాలి..



**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని పత్తిపాక శివారులో పెద్దగుట్టకు నూతనంగా ఏర్పడే స్టోన్ క్రషర్ ఏర్పాటు జరగకుండా చూడాలని గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్తిపాక పాలకవర్గం మరియు ప్రజలు మండల అధికారుల దృష్టికి మరొకమారు ఈ విషయాన్ని తెలియజేస్తూ గతంలో ప్రతిపాక శివారులో శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ ఏర్పాటు చేయడం జరిగిందని దానివల్ల అనేక రకాల పర్యావరణ సమస్యలు ఆరోగ్య సమస్యలు చెడిపోవడం పంట పొలాలు చెడిపోవడం భూగర్భ జలాలు అడుగంటి పోవడం జీవరాశులు అంతరించిపోవడం జరిగిందని దీనివల్ల మానవ సమూహానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.ఇప్పుడు నూతనంగా అదే రీతిలో గ్రామానికి అతి సమీపంలో పెద్ద గుట్టకు నూతనంగా మరొక క్రషర్ ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారని దానికి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా చర్య తీసుకోవాలని అధికారులను కోరారు.పత్తిపాక గ్రామం పచ్చని పంటలతో, చెట్లు చేమలతో, వాగు వంకలతో సస్యశ్యామలంగా ఉండేదని, ఈ స్టోన్ క్రషర్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని వల్లకాడుల తయారు చేస్తున్నారని అధికారులతో వాపోయారు.ఇట్టి విషయంపై గ్రామ పాలకవర్గం దీనికి సంబంధిత అధికారులు అందరికీ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజుల నుండి వివిధ దినపత్రికలలో పెద్దగుట్టకు నూతన క్రషర్రు కోసం భూమి సర్వే అనే శీర్షికతో వార్తలు వచ్చాయని, దీనిపట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నూతన క్రషర్ ఏర్పాటు జరగకుండా చర్యలు తీసుకొని పత్తిపాక గ్రామాన్ని రక్షించాలని కోరారు.లేనియెడల పత్తిపాక గ్రామ ప్రజలను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామం పంచాయతీ ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డు మెంబర్లు నాలకే వీర ప్రతాప్, గడ్డమీది హారతి కరుణాకర్ గజ్జి రమేష్ బిఎస్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఏ బి ఎస్ ఎఫ్ నాయకులు బోలేపెల్లి ప్రసాద్,బిఆర్ఎస్ నాయకులు అశోక్ లు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్‌లో వృద్ధాప్య పింఛన్ చేర్చాలి

- తెలంగాణ రక్షణ సేన పరకాల నియోజకవర్గం నాయకుడుబిదండు సుధాకర్ డిమాండ్ చేశారు



**ప్రజావాణి నడి కూడా ఆగస్టు 17** నడికూడ: చేయూత పింఛన్ పథకంలో వృద్ధాప్య పింఛన్లను కూడా చేర్చి అర్హులైన వృద్ధులకు నెలసరి పింఛన్లు అందించాలని తెలంగాణ రక్షణ సేన పరకాల నియోజకవర్గ నాయకుడు దండు సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నడికూడ మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దండు సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 57 ఏళ్లు దాటిన అనేక మంది వృద్ధులు కూలీ పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కుటుంబ ఆదాయం తక్కువగా ఉండటంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం 57 ఏళ్లు దాటిన వృద్ధులను గుర్తించి, తక్షణమే చేయూత పింఛన్ పథకంలో వృద్ధాప్య పింఛన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి వృద్ధుడికి నెలసరి పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు జల్లురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాధార పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం

- మండల వ్యవసాయ అధికారి మేకల ఋషేంద్రమని





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 17** మిర్యాలగూడ రైతువేదికలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో, రైతులకు ప్రత్యామ్నాయ పంటలు మరియు వర్షాధార పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా PCC డిలీగెట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి మేకల ఋషేంద్రమని , "రాజు మాలవత్ రమేష్ రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల వర్షాధార పంటలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కేతావత్ జవహర్,ప్రవీణ్,రైతులు మోహన్ రెడ్డి , రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వర్షాధార పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగి, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. వర్షాధార పంటలు -- తక్కువ నీటి అవసరం -- స్థిరమైన సాగు రైతు సంక్షేమమే వ్యవసాయ శాఖ లక్ష్యం

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎంపీ రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 17:** ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. సుమారు 40 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.ఈ పర్యటనలో భాగంగా యర్రగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను నాయకులు ఘనంగా ప్రారంభించారు. అలాగే మర్రిగూడెం గ్రామంలో మురుగునీటి సమస్య నివారణకు ఉద్దేశించిన డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామకృష్ణపురం గ్రామంలో నూతనంగా పూర్తి చేసిన సీసీ రోడ్లను వైభవంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన జోగిపేట క్లాక్ టవర్‌పై అధికారుల నిర్లక్ష్యం





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన జోగిపేట ప్రసిద్ధ క్లాక్ టవర్ నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణానికి చారిత్రక గుర్తింపుగా నిలిచిన ఈ కట్టడం పైభాగంలో పిచ్చి మొక్కలు, తీగలు విపరీతంగా పెరిగి కట్టడాన్ని ఆక్రమిస్తున్నాయి. చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సిన అధికారులు ప్రతిరోజూ కళ్ల ముందే కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మొక్కలు కట్టడం గోడలపైకి విస్తరించడంతో భవనం భద్రతపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది.తెలంగాణలోని చారిత్రక క్లాక్ టవర్లు పట్టణాల వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ప్రజలు అంటున్నారు.వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి, క్లాక్ టవర్‌కు మరమ్మతులు చేపట్టి, చారిత్రక కట్టడంగా సంరక్షించాలని జోగిపేట ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పరకాల పాలిటెక్నిక్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా





**ప్రజావాణి ఆగస్టు 17నడికూడా** పరకాల: పాలిటెక్నిక్ కళాశాలల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరకాల పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీటీఈటీ బోర్డును మరింత అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో హాస్టళ్లు, ల్యాబొరేటరీలు, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది సర్వీస్ నిబంధనలకు రక్షణ కల్పించాలని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను వైఎస్ఎస్‌యూ లో విలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, నాగరాజ్, అభినవ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ కు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజావాణి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ నీట్ శిక్షణకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాల, బాలికలకు వంద చొప్పున సీట్లు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ లో టీజీఎస్ డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈ చిలుకూరులో బాలురకు, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులై, నీట్-2026 రాసిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల విద్యార్థులు నీట్ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 22 లోగా సంబంధిత https://tgswreis.telangana.gov.in/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఫీజు అవసరం లేదని పేర్కొన్నారు. దరఖాస్తు అనంతరం ధ్రువపత్రాలను జతపర్చి దరఖాస్తు పత్రాన్ని పెద్దపల్లి జిల్లా డిసిఓ కేంద్రం అయిన మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో పనివేళలో అందజేయాలని సూచించారు.

# కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన తహారాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదయ్య



**ప్రజావాణి శాయంపేట** :కాటం తిరుపతిరెడ్డి తన కుమారుడు రవీందర్ రెడ్డి కలిసి తహరాపూర్ శివారులోని 107 సర్వే నంబర్ కొడిశలకుంట దగ్గర భూమిని క్రషర్ కొరకు 40 సంవత్సరాల క్రితం 60 వేల రూపాయలకు గుత్తాగా అందాద రెండు ఎకరాలు కొని పహానిలో ఎంత ఉంటే అంత మూడు ఎకరాలు అక్రమంగా దొంగ కాగితాలు సృష్టించి పట్టా చేసుకునీ కట్టను మరియు దారిని ఆక్రమించుకొని దళిత రైతులమైన మాకు దారి లేకుండా చేసిన విషయం గూర్చి ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో కాటం తిరుపతి రెడ్డి రవీందర్ రెడ్డి లపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులమైన మాకు న్యాయ చేసి కట్టపై క్రషర్ ర్యాంపు నిర్మించి దారి లేకుండా చేసిన వారిపై మరియు దళిత రైతులమైన మా దారీ ఆక్రమించుకొని మమ్ములను దారి నుండి పోనీయకుండా చేస్తూ తిరుపతిరెడ్డి రవీందర్ రెడ్డి లు గతంలో సర్వే చేయిస్తే అప్పుడు వచ్చిన సర్వే యర్ ఎవరి భూమికి వారికి హద్దులు పాతి నక్ష గీసి వెళ్ళినారు కానీ మళ్లీ అక్రమంగా దొంగ కాగితాలు సృష్టించి తిరుపతి రెడ్డి రవీందర్ రెడ్డి మళ్లీ కావాలని సర్వే చేయించుకొని దారి మరియు కట్ట ను పోవాలని అమ్ముకొని పోవాలని చూస్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రేణికుంట్ల సదయ్య మరియు కొమ్ముల మల్లయ్య మరియు తహరాపూర్ దళిత రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

- **డిప్లమాను ఐటిఐలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకొని జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి**
- **SFI జిల్లా మల్లారపు ప్రశాంత్**




**రాజన్న సిరిసిల్ల:- ప్రజావాణి ఆగస్టు 18**ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (YISU) పేరిట శక్తి పాలసీని తీసుకువచ్చి డిప్లమా కోర్సులను ఐటిఐ ఏటీసీలతో అనుసంధానం చేయడం సరికాదని అన్నారు. అదే విధంగా విద్యారంగాన్నీ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ పేరుతో సాదీజు ను తొలగించే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలనీ హితవు పలికారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో పాలిటెక్నిక్ విద్యార్థులను కార్మికులుగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు జీవో నంబర్ 97 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. అదేవిధంగా స్కిల్ యూనివర్సిటీ పేరుతో విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడటం బాధాకరమని అన్నారు. పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ కోర్సులుగా అప్గ్రేడ్ చేయాల్సింది పోయి డి గ్రేడ్ చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని డిమాండ్ చేశారు ప్రభుత్వం విద్యార్థుల సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తు పోరాటాలకు సన్నదమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, సాయిరాం, అక్షిత, ప్రణవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్రలను అడ్డుకుంటాం: ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి ఆగస్ట్,17**తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసి రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ పాండుకు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ...

హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.

"కేసీఆర్ ఒక మేనమామలా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. దాదాపు 3 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు సుమారు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలిచింది" అని అన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వల్ల పేద కుటుంబాల్లో పెళ్లి భారం తగ్గిందని, అనేకమంది ఆడబిడ్డలు తమ విద్యను కొనసాగించేందుకు కూడా అవకాశం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలిచిందన్నారు. ఈ పథకానికి జాతీయస్థాయిలో కూడా ప్రశంసలు లభించాయని పేర్కొన్నారు.

"ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోగా, ఇప్పటికే



అమల్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసింది" అని చింత ప్రభాకర్ మండిపడ్డారు.

"కళ్యాణ లక్ష్మి ఏమైంది? షాదీ ముబారక్ ఏమైంది? పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ దరఖాస్తుదారులకు ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారు? ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అనేకమంది లబ్ధిదారులు తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సాయం కోసం ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తుందని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ...

"కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఉండకూడదు, ప్రజలకు మేలు జరగకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసేందుకు కుట్ర చేస్తోంది" అని ఆరోపించారు.

ప్రభుత్వం కావాలనే కేసు విషయంలో సరైన విధంగా స్పందించకుండా ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తోందని విమర్శించారు.

"కళ్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణం. పలుమార్లు గడువు



లభించినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు? పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన ఇంత కీలకమైన పథకం విషయంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేదు?" అని ప్రశ్నించారు.

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ...

"ముఖ్యమంత్రి, మంత్రులు లేదా ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం, పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి విషయంలో మాత్రం ఎందుకు సరిగ్గా స్పందించలేదు?" అని ప్రశ్నించారు.

ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి, ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ పథకాన్ని నిలిపివేసిందని ఆరోపించారు.

"లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఇలాంటి పథకాలను రద్దు చేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రతిపక్షంగా మా బాధ్యత. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,ఆ హామీని అమలు చేయకుండా ఇప్పుడు పేదఆడబిడ్డలను మోసం చేస్తోంది"అని అన్నారు.

"కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తే పేద ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు" అని చంటి క్రాంతి కిరణ్ హెచ్చరించారు.

కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.. పేదింటి ఆడబిడ్డల హక్కులను కాపాడాలి.. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబాకర్ తెలంగాణ పేదింటి బిడ్డా ఆత్మ గౌరవం

- **కోర్టు నాలుగు సార్లు గడువు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు.**
- **పరిగి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నేత, కొప్పుల మహేష్ రెడ్డి,**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు17:**కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకమే కాదని,తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల భవిష్యత్తు, ఆత్మగౌరవంతో ముడిపడిన కార్యక్రమాలని ఆనాటి బి ఆర్ ఎస్,కెసిఆర్ ప్రభుత్వం రూ. 51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా కెసిఆర్ దాన్ని రూ.75,116కు,అనంతరం రూ.1,00,116కు పెంచారని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు, రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్



ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు, ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాని బలోపేతం చేయాల్సింది పోయి,దానినే రద్దు చేసే ప్రయత్నిస్తోందని మహేష్ రెడ్డి తెలిపారు. పెళ్లిళ్లు జరిగి చాలా కాలం గడిచినా,కొందరికి పిల్లలు పుట్టినా కూడా తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారని,చాలా కాలం తర్వాత ఆమోదం పొందిన దరఖాస్తులకు సంబంధించిన చెక్కులు కూడా పూర్తిస్థాయిలో పంపిణీ కాకుండా ఆగిపోయాయని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అన్ని అర్హులైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి,ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ తరుపున భారీ ధర్నాకు పిలుపును ఇస్తాం అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రశ్నించారు.

# వెలంపల్లి క్రాస్ వద్ద బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన

- **పరకాల--హనుమకొండ రహదారి దుస్థితిపై ప్రయాణికుల ఆందోళన**

**నడికూడా ఆగస్టు 17 ప్రజావాణి**పరకాల: పరకాల నుంచి అంబాల మీదుగా హనుమకొండకు వెళ్లే ప్రధాన రహదారి దారుణ స్థితికి చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేల్లంపల్లి క్రాస్ వద్ద రహదారి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో కంకర తేలిపోయి, దుమ్ము, గుంతలతో మార్గం ప్రమాదకరంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ఆ మార్గంలో వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెల్లంపల్లి క్రాస్ వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది.

అదే ప్రాంతంలో బైక్‌పై ప్రయాణిస్తున్న తండ్రి, కుమార్తె కూడా రహదారి దుస్థితి కారణంగా అదుపుతప్పి కిందపడినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్య

పరకాల--అంబాల--హనుమకొండ మార్గంలో రహదారి నిర్మాణ పనులు నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడంపై



స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లే సమయంలో భారీగా దుమ్ము లేస్తోందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని చెబుతున్నారు. కనీసం కంకరపై నీటిని చల్లే చర్యలు కూడా చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రయాణికులు వాపోతున్నారు.

ఆర్టీసీ బస్సులకు తీవ్ర ఇబ్బందులు

ఈ మార్గంలో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. రహదారి అధ్వానంగా ఉండటంతో బస్సులు నెమ్మదిగా నడపాల్సి వస్తోంది. గుంతలు, కంకర కారణంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించే వారికి ఈ మార్గం మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలని డిమాండ్?

రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు, ఏఈలు, కాంట్రాక్టర్ తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. పనులను మధ్యలో నిలిపివేయకుండా నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అప్పటివరకు ప్రమాదాలు జరగకుండా కంకరపై నీటిని చల్లడం, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారకముందే అధికారులు స్పందించి పరకాల--అంబాల--హనుమకొండ రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి: కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొనింటి మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడపడుచుల కోసం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కోరారు. ధర్నాలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్లు పి. జైపాల్ రెడ్డి, పట్నం మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు బుచ్చి రెడ్డి, మనోహర్ గౌడ్, డి.బి. నాగభూషణం, పైతర సాయి కుమార్, చాపల వెంకటేశం, చేవెళ్ల విఠల్, శివకుమార్, శశికుమార్, నాగరత్నం గౌడ్, ఎ. శంకరయ్య, బిర్ల శంకర్, కరుణాకర్, పల్లె వెంకట రమణ, మొగులయ్య, జెన్న విజయ్ కుమార్, సాయి కుమార్ తదితరులు, భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపాలపురం-డాక్య తండా బీటి రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

- కంకర రోడ్డుతో ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- ప్రజావాణిలో ఎం పీడీవో మంగమ్మకు వినతిపత్రం సమర్పించిన సిపిఐ శ్రేణులు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 17(ప్రజా వాణి)** గార్ల మండల పరిధిలోని గోపాలపురం క్రాస్ రోడ్ నుండి డాక్య తండా వరకు నిలిచిపోయిన బీటి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న డాక్య తండా రోడ్డును పూర్తి చేయాలనీ కోరుతూ ఎంపీడీఓ మంగమ్మ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై 4 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పనులు పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వం పర్యవేక్షించకపోవడం, కాంట్రాక్టర్ తీవ్ర అలసత్వం వహించడం వల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమైందని మండిపడ్డారు.రోడ్డుపై కేవలం కంకర పోసి వదిలేయడంతో నిత్యం వాహనదారులు జారిపడి తీవ్ర గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణికులతో పాటు మూగజీవాలు కూడా నడవలేక నరకయాతన అనుభవిస్తున్నాయని తెలిపారు.ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన బీటి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బుద్ధారం అండర్ గ్రౌండ్ నుండి బుద్ధారం గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్,భూక్య హరినాయక్,మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ రవికుమార్ దశ దినకర్మలో పాల్గొన్నా ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**ఆగస్టు 17 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ఇటీవల మృతిచెందిన సాక్షి రిపోర్టర్ దుగ్యాల రవి కుమార్ దశదినకర్మ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుగ్యాల రవికుమార్ మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రవికుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుగా సమాజానికి సేవలందించిన దుగ్యాల రవికుమార్ మృతి బాధా కరమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని , కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , స్థానిక ప్రజాప్రతినిధులు , రవికుమార్ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి.. ఆడబిడ్డలతో ఆటలా..?

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా..
- పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్..





**నడి కూడా ఆగస్ట్ 17 ప్రజావాణి**హనుమకొండ,ఆగస్టు 17: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తూ అర్హులైన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.
"పేదింటి ఆడబిడ్డల సంక్షేమంతో ఆటలాడటం సరికాదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి" అని డిమాండ్ చేశారు.అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని, పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగుల చవితి సందర్భంగా సర్పంచ్ ధర్మ తేజ ప్రత్యేక పూజలు



**బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రం లో నాగుల పంచమి సందర్భంగా నాగుల అమ్మవారికి సర్పంచ్అరిగే ధర్మతేజ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ, అరిగే గాయత్రి ,శేఖర్ యాదవ్, శివ యాదవ్, మేకల రాజు, ఈరస్ సాయిలు, శ్రీనివాస్ గౌడ్,కందకుర్తి రంజిత్,నరేంద్ర గౌడ్, గజేందర్, నారం పీరన్న, యమ చిన్న రాములు, మేకల రాములు,మన్విత్ యాదవ్,సాయిలు,పండరి, లంబు సాయిలు, ఇంగు సాయి కృష్ణ, ఇంగురాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతులకుపతి నాయక్ ప్రార్థివ దేహం పై నివాళులర్పిస్తున్న హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి



**గరిడేపల్లి ఆగస్టు 17(ప్రజావాణి)** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతులకుపతి నాయక్ అలియాస్ బోనా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించిన లకుపతినాయక్ ప్రార్థివ దేహం పై హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డిస్థానిక నాయకులతో కలిసి గులాబీ జెండా కప్పి నివాళులర్పించారు లకుపతినాయక్ మరణం గార కుంట తండా గ్రామానికి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని వారు అన్నారు నివాళులర్పించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి షాంపూ నాయక్ వెంకట్రామ్ నాయక్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నీలా హేమ్లా నాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ బాలు నాయక్ నరేందర్ నాయక్ రవీందర్ నాయక్ బచ్చలకూరి కోటయ్య స్థానిక నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 102 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారు లను ఆదేశించిన జిల్లా కలెక్టర్.



**ఆగస్టు 17 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 102 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 66 , మున్సిపాలిటీ 7 , సర్వే ల్యాండ్స్ 6 , స్పెషల్ డిప్యూటీ యూనిట్ 4 , గ్రామీణ అభివృద్ధి శాఖ 3 , ఎస్సీ డెవలప్మెంట్ 2 , ఇరిగేషన్ 2 , హౌసింగ్ 2 , విద్యాశాఖ 2 , డిఎల్పిఓ 2 , బీసీ సంక్షేమం , వైద్య ఆరోగ్య , చేనేత , జౌళి , ఉపాధి కల్పన , జిల్లా సంక్షేమ శాఖ , జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియ జేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటి కపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక , జెడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చేగుర్తిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

- జిల్లా ఇన్చార్జ్ బిమంద రాజు మాదిగ





**చేగుర్థి ప్రజావాణి ఆగస్టు 17** కరీంనగర్ రూరల్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షురాలు దండు వరలక్ష్మి మాదిగ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రుద్రారం రామచంద్ర మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరయ్యారు.దండు అంజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలిగా ఆరెపల్లి వసంత మాదిగను, ఉపాధ్యక్షులుగా ఖాంపల్లి మాధవి, ఆరెపల్లి సుగుణ, చామనపల్లి వనితలను, కార్యదర్శులుగా కాంపల్లి రాజవ్వ, చామనపల్లి హనుమవ్వలను ఎన్నుకున్నారు. సభ్యులుగా కాంపల్లి లక్ష్మి, చామనపల్లి సూరమ్మ, సామానుపల్లి లక్ష్మి మాదిగ, ఎలుకపల్లి మాధవి మాదిగ తదితరులను నియమించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు మాదిగ, బొమ్మకాల అధ్యక్షురాలు సోనీ మాదిగ, రాజేశ్వరి మాదిగతో పాటు డప్పు కళాకారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఐక్యంగా పనిచేసి మాదిగల హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా 'జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ' అంటూ నినాదాలు చేశారు.

# కళ్యాణ లక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించి యధావిధిగా కొనసాగించాలి

- కళ్యాణ లక్ష్మి పథకం ఎగగొట్టేందుకు ప్రభుత్వం కుట్ర
- తులం బంగారం హామీ ఏమైంది
- శీలంశెట్టి రమేష్ మాజీ ఎంపీటీసీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 17(ప్రజా వాణి)** నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎగగొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని గార్ల మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ ఆరోపించారు.కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారాస ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఉన్న పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.కళ్యాణ లక్ష్మి కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఆడబిడ్డ ఇప్పుడు ఎన్నికల హామీ మేరకు తులం బంగారం కూడా అడుగుతోందని అందుకే ప్రభుత్వం పథకం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.పేదింటి ఆడబిడ్డల హక్కుగా మారిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపి వేయవద్దని పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని, ఎన్నికల హామీ మేరకు తులం బంగారం కూడా అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారాస నాయకులు ఎండి ఖదీర్ బాబా,బూడిద మురళి,బాలు నాయక్, సునావత్ నరసింహ, నాగయ్య,శ్రీరామ్,విజయ్, ముంగి రాములు,సలీమ్, కొండల్,దారావత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి రద్దు చేస్తే ఊరుకోం: బిఆర్ఎస్

- పథకం కొనసాగించాలని నెల్లికుదురులో ధర్నా

**ప్రజావాణి,నెల్లికుదురు:** కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేస్తే ఊరుకోమని బిఆర్ఎస్ మండల కార్యదర్శి వెన్నాకుల శ్రీను ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొనసాగించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహబూబాబాద్- తొర్రూరు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి తహసిల్దార్ చంద నరేష్ కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెన్నాకుల శ్రీను మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయడంతో కేటి ఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరానికి ప్రతీక అని దీనిని హైకోర్టు తీర్పును సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సంబంధిత పథకానికి మరో తులం బంగారం జతచేసి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు హామీని అమలు చేయకపోగా ఏకంగా పథకాన్ని రద్దు చేయడానికి పావులు కదుపుతుండడం దారుణమన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసీఆర్ ప్రభుత్వం రూ.51 వేల తో ప్రారంభించి రూ. 75 వేల116, అనంతరంరూ.1లక్ష 116 రూపాయలకు పెంచాలని గుర్తు చేశారు. పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో మేచరాజు పల్లి సర్పంచి తూర్పాటి శంకరయ్య నాయకులు ఎర్రబెల్లి నవీన్ రావు, భోజ్యా నాయక్,భీముడు,అనిల్,ఎండి రహమాన్,ఎడ్ల మహేష్,హెచ్చు అశ్విన్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్‌లో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు





**మేడ్చల్ ఆగస్టు 17 (ప్రజావాణి):-** ఎల్లంపేట మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలోని లింగాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లిని కొలుస్తూ మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు ఈ సందర్భంగా నాతి వేణుగోపాల్ గౌడ్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.గ్రామ ప్రజల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు బోనాల పండుగలు ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.

# కళ్యాణ లక్ష్మిపై బీఆర్ఎస్ ధర్నా.. రాజకీయ రగడ

● పథకం ఆపేశారని ఆధారం చూపండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి



**మేడ్చల్ ఆగస్టు 17 (ప్రజావాణి):-** కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారని మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి ఆరోపించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పేదల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం గుర్తుకు రావడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని రాకేష్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పథకాల పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులపైనే ఉందన్నారు. ఆధారం ఎక్కడ?"కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు అందుకు ఆధారం చూపాలి. ఏ GO ద్వారా పథకాన్ని రద్దు చేశారో వెల్లడించాలి. ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తూ పేదల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు" అని లవంగు రాకేష్ వంజరి ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. మేడ్చల్ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, రాజకీయ డ్రామాలకు స్వస్తి పలికి నిజమైన ప్రజా సమస్యలపై పోరాడాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

# ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

● షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలని ధర్నా






**చిలిపిచెడ్. ఆగస్టు 17 ప్రజావాణి** చిలిపిచెడ్ మండల కేంద్రంలో షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చిలిపిచెడ్ ఎంఆర్ఓ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర..

ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను నీరుగార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేయడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు."ఇదేం రాజ్యం.. దొంగల రాజ్యం.. వద్దురా కాంగ్రెస్ పాలన.. రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్.. చెత్త పాలనకు చరమగీతం పాడాలి" అంటూ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు.

ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం..

పేదల కన్నీళ్లతో ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని,పేదల సంక్షేమాన్ని అడ్డుకుంటే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పేదింటి ఆడబిడ్డల ఉసురు తగిలి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ శివ ప్రసాద్ కి ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు.

# మయూర ఇండియా కంపెనీ ఎదుట కార్మికుల నిరసన

● చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై తక్షణ చర్చలకు డిమాండ్.. ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన





**మేడ్చల్ ఆగస్టు 17 (ప్రజా వాణి):-** మేడ్చల్ పరిధిలోని మయూర ఇండియా కంపెనీ ఎదుట ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు దిగారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనకు బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు శంభు ప్రభాకర్ మద్దతుగా నిలిచి ధర్నాలో పాల్గొన్నారు.

**చర్చలతోనే పరిష్కారం.. కార్మికుల డిమాండ్**

చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై యాజమాన్యం తక్షణమే చర్చలు ప్రారంభించి, కార్మికులకు ఆమోదయోగ్యమైన న్యాయబద్ధమైన పరిష్కారం కుదుర్చుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కార్మికులపై కక్షసాధింపు చర్యలు, వేధింపులు నిలిపివేయాలని స్పష్టం చేశారు.

**డిస్మిస్ చేసిన వైస్ ప్రెసిడెంట్‌ను విధుల్లోకి తీసుకోవాలి**

డిస్మిస్ చేసిన వైస్ ప్రెసిడెంట్ కె. బాలమల్లేష్‌ను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగులు ప్రధాన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

**టిడిపి ఇన్సెంటివ్‌లు చెల్లించాలని డిమాండ్**

2022లో కోత విధించిన కేటిపి ఇన్సెంటివ్‌లను వెంటనే చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. గతంలో తమకు అందాల్సిన ప్రోత్సాహకాలను నిలిపివేయడం వల్ల కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.

**కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణకు పిలుపు**

కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళనకారులు కోరారు. సమాన పనికి తగిన హక్కులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని వారు పేర్కొన్నారు.

**హక్కుల కోసం ఐక్య పోరాటం**

ఉద్యోగుల సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదని, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలని ఆందోళనకారులు పేర్కొన్నారు.యాజమాన్యం వెంటనే స్పందించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు.న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు.

# చిన్నారికి 'జస్వికా శ్రీ' అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు.ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి



తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారికి మున్సిపల్ కమిషనర్ పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా,



కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్వికా శ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్యకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● ఎస్పీ డాక్టర్ శబరీష్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 17(ప్రజా వాణి )** జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సోమవారం కురవి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ గదులు,రికార్డులు,సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.ముందుగా రిసెప్షన్ విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల పిటిషన్లు,వాటి పరిష్కార స్థితి, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి,ఎలాంటి అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసులు, పిటిషన్లు,స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని సీసీటీఎన్స్ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సూచించారు.సీసీటీవీ కెమెరాల పనితీరు, కవరేజ్, రికార్డింగ్ పరిస్థితిని పరిశీలించి, సీసీటీవీలను నిరంతరం పర్యవేక్షిస్తూ సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల దర్యాప్తులో సీసీటీవీ ఫుటేజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులు,రౌడీ షీట్లు,సస్పెక్ట్ షీట్లు, పాయింట్ బుక్స్ తదితరాలను




పరిశీలించారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, పూర్తిస్థాయిలో నిర్వహించాలని కురవి ఎస్ఐ సతీష్‌కు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా సమీక్షించారు.కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లు వివరాలను ఎస్ఐ సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు.ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచి, వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణపై కూడా ఎస్పీ



ప్రత్యేకంగా సమీక్షించారు.గంజాయి బీటర్ల వివరాలను సేకరించి, వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి పిటిషన్ల విషయంలో ఎలాంటి పెండెన్సీ ఉండకూడదని, ప్రతి పిటిషన్‌ను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా,నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

# లింగాపూర్‌లో రెపరెపలాడిన జెండా.. గొల్లకురుమల హక్కుల కోసం ఐక్య పోరాటానికి పిలుపు

● 30 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న గొర్రెలు, మే కల పెంపకదారుల సంఘం

**మేడ్చల్ ఆగస్టు 17 (ప్రజావాణి):-** గొల్ల, కురుమల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మేడ్చల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంఘం ఏర్పడి మూడు దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సంఘం సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు సానం మల్లేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1996 ఆగస్టు 22న ఏర్పడిన సంఘం 2026 ఆగస్టు 22 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందని తెలిపారు. ఈ మూడు దశాబ్దాల కాలంలో గొర్రెలు, మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు.

**సంక్షేమానికి మరింత భరోసా కావాలి**

గొల్ల, కురుమ కుటుంబాలకు ప్రభుత్వం మరింత సామాజిక, ఆర్థిక భరోసా కల్పించాలని సానం మల్లేష్ కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రత్యేక ఆర్థిక భద్రత కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న గొల్ల,



కురుమ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

**మహాసభలకు భారీగా తరలిరావాలి**

చెంగిచెర్లలో జరగనున్న నాలుగో మహాసభలను విజయవంతం చేసేందుకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు తరలిరావాలని సానం మల్లేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు, ప్రతి గ్రామం నుంచి వాహనాలతో మహాసభకు తరలిరావాలని కోరుతూ "ఇంటికో మనిషి.. ఊరుకో బండి" నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**ఐక్యతే బలం**

గొల్ల, కురుమల సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న



కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బత్తుల రవి, జనరల్ సెక్రటరీ బత్తుల వీరేష్, కమిటీ సభ్యులు జి. మహేష్, బి. ఆంజనేయులు, బి. లక్ష్మణ్, బి. దేవేందర్, ఎస్. కృష్ణ, బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు. లింగాపూర్‌లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం గొల్ల, కురుమల ఐక్యతను చాటిచెప్పింది.

# కేసముద్రం 'ప్రజావాణి'లో సమస్యల వెల్లువ...తక్షణ పరిష్కారానికి అధికారుల యుద్ధప్రాతిపదిక చర్యలు!

■ ప్రజా పరిషత్ ఆవరణలో విజయవంతంగా ముగిసిన అర్జీల స్వీకరణ.
■ ఒకే వేదికపైకి 21 మంది మండల స్థాయి అధికారులు.
■ స్పాట్‌లోనే ఫైళ్ల పరిశీలన.. 'స్పందన'పై హర్షం వ్యక్తం చేస్తున్న జనం.

**కేసముద్రం ఆగష్టు 17,ప్రజావాణి.** ప్రజల గొంతుకకు తక్షణ న్యాయం అందించడమే లక్ష్యంగా కేసముద్రం మండల ప్రజా పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో నేడు నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను అందించింది. ఉదయం 10:00 గంటలకే ప్రారంభమైన ఈ వినూత్న ప్రజా వేదిక.. మధ్యాహ్నం 1:00 గంటల వరకు జనసందడిగా మారింది. తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన సామాన్య జనం కోసం ఏకంగా 21 మంది మండల స్థాయి అధికారులు ఒకే చోట వాలిపోయారు. టేబుళ్లపై పేరుకుపోయిన పాత ఫైళ్లకు కాలం చెరిపేస్తూ, నేరుగా ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన



తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**సమస్య ఏదైనా.. పరిష్కారం తక్షణమే!**

ఈ రోజు జరిగిన ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాధితులు మొత్తం 15 అర్జీలను అధికారుల ముందుంచారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, స్థానిక మౌలిక వసతుల వంటి వినతులను స్వీకరించిన అధికారులు కేవలం కాగితాలు తీసుకొని పక్కన పడేయలేదు. అక్కడికక్కడే అర్జీదారులతో మాట్లాడి, ఆయా శాఖల అధికారులతో ఫైళ్లను వెనువెంటనే స్క్రీనింగ్ చేయించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రతి గ్రీవెన్స్‌ను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి తీరుతామని అధికారులు స్పష్టం చేశారు.

**ప్రజల మనసు గెలిచిన అధికారులు..**

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పనులు కావనే అపవాదును ఈ నాటి 'ప్రజావాణి' పటాపంచలు చేసింది. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా స్పందించిన తీరు స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. అర్జీ ఇచ్చిన కొద్దిసేపటికే అధికారులు తమ సమస్యపై సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టడం చూసి, "మా సమస్యకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం కలిగింది" అంటూ పలువురు అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల ఈ తక్షణ కార్యాచరణ కేసముద్రం మండల ప్రజల మనసులను గెలుచుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో, ఏఈఈ,ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి లో ప్రధ్యాన్యత ఉంటుంది

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 17 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఎడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మొత్తం 92 వినతులు స్వీకరణ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుఫైజాన్ అహ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల



అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ,



భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను కొనసాగించాలి

- హైకోర్టులో వేసిన పిటిషన్ కు ప్రభుత్వం వెంటనే కౌంటర్ దాఖలు చేయాలి
- ముదిగొండ రెవెన్యూ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నిరసన అనంతరం తాసిల్దారుకు వినతిపత్రం అందజేత



**ముదిగొండ ఆగస్టు 17 ప్రజావాణి ప్రతినిధి**బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్లో మరియు నియోజకవర్గాల మండల కేంద్రాలలో ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపద్యంలో సోమవారం ఉదయం ముదిగొండ బీర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద ఓ వ్యక్తి హైకోర్టులో వేసిన పిటిషన్కు ప్రభుత్వ వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని వారు డిమాండ్ చేశారు తాసిల్దార్ కార్యాలయం ఎదుట తమ నిరసన తెలియజేసి అనంతరం తహసిల్దార్ రవికుమార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు పోట్ల వెంకటప్రసాద్ మాజీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు బంక మల్లయ్య నాయకులు బత్తుల వెంకట్రావు తదితరులు నాయకత్వం వహించగా ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోడె బాబు పచ్చ సీతారామయ్య ఏలూరు రమేష్ ఆనందరావు కిరణ్ కోటి అనంత రాములు పొనుకుల కోటేష్ యాదవ్ షేక్ ఖాజా కొమ్మూరి రమేష్ వడ్డెల్లి కిరణ్ గుంటూరు పద్మనాభం శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి రద్దు కుట్ర విరమించుకోవాలి...!

- వేములవాడలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ, ధర్నా
- పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలవండి.
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగించాలని బీఆర్ఎస్ డిమాండ్.
- లక్ష ం తులం బం గారం అమలు చేయాలి.
- తహసీల్దార్ కు వి నతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు.

**//వేములవాడ// ఆగస్టు - 17 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**పట్టణ బీఆర్ఎస్ పార్టీ మరియు మహిళా విభాగం ఆధ్వర్యంలో వేములవాడలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు

ఈ సందర్భంగా మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ, "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసే కుట్ర జరుగుతోంది" అని ఆరోపించారు.హైకోర్టులో ప్రైవేటు వ్యక్తి ఉచిత పథకాలు రద్దు చేయాలని పి ఐ ఎల్ దాఖలు చేస్తే, దానికి కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినా నెల రోజులు దాటినా ప్రభుత్వ న్యాయవాదులు స్పందించడం లేదని



విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు సంబంధించిన కీలక అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కెసిఆర్ హయాంలో అమలైన పథకాలు 2014 అక్టోబర్ 2న కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించిందని గుర్తుచేశారు. మొదట ఎస్సీ, ఎస్టి, మైనారిటీలకు 51,000, తర్వాత 75,000, చివరకు అందరికీ 1,00,116 అందించామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డిసెంబర్ 9 నుంచి లక్ష ం తులం బంగారం ఇస్తామని మహిళల ఓట్లు దండుకుని, ఇప్పుడు మోసం చేస్తోందని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్ పథకాలు అమలయ్యాయని, వాటిని కూడా రద్దు చేసేందుకు రేవంత్ సర్కార్



కుట్ర చేస్తోందని మండిపడ్డారు.

తహసీల్దార్ కు వినతిపత్రం

ర్యాలీ అనంతరం తహసీల్దార్ ను కలిసి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలిచాయని మహిళా కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి, వెంగళ అనితలు పేర్కొన్నారు. లబ్ధిదారులందరికీ లక్షతో పాటు తులం బంగారం సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నవారు కౌన్సిలర్లు వాసాల లావణ్య-శ్రీనివాస్, ఏనుగు తిరుపతిరెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గూడూరి మధు, సిరిగిరి రాంచందర్, మారం కుమార్, కోండ నర్సయ్య, రేగుల రాజేశం, పెద్ది రాజు, గోస్కుల నర్సయ్య, ఉల్లెందుల హనుమంత్, మహిళా నాయకురాళ్లు మొట్టల అనూష, జంగిటి శ్రీనిధి, పెద్ది లలిత తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో స్వయం సహాయక సంఘాల భవనం శంఖుస్థాపన

**చిలుకూరు ఆగస్టు17(ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో నూతనంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) వి.ఓ. (విలేజ్ ఆర్గనైజేషన్) భవనానికి తిపిరిశెట్టి దీపక్ వర్మ జ్ఞాపకార్థం తిపిరిశెట్టి కోటేశ్వరరావు,లింగమ్మ, వెంకటరమణ జయంతి, రవికుమార్,కల్పన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దిపక్ వర్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణానికి సుమారుగా 600000 విలువ చేసే 200 గజాల స్థలాన్ని అప్పగించాం ఈ భవనం





వలన మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈభవనాన్ని దీపక్ వర్మ జ్ఞాపకార్థం నిర్మించినటం వల్ల సమభావన సంఘం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కిరణ్, గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, ఉపసర్పంచ్ పాయిలి చంద్రకళ,గన్నా.కోటేష్ వర్మ, వేమూరి కృష్ణయ్య,తిపిరిశెట్టి వినయ్,తిపిరిశెట్టి.వెంకన్న,నిర్మల,మాజీ సర్పంచ్ తిపిరిశెట్టి కృష్ణ,ఎపియం,సిసి వ్,పాయిలి.కోటేశ్వరరావు,నల్లబోతు సత్యనారాయణ,నిగిడాల విరయ్య, సుంకర.సూరయ్య ,బసవయ్య ఎల్ఐసి,జయరామయ్య,తిపిరిశెట్టి.విరయ్య,కట్టెకోల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి...!

- పోషకాహారం తీసుకోవాలి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- వేములవాడ కేజీబీవీ లో జిల్లా కలెక్టర్ తనిఖీ.

**//వేములవాడ// ఆగస్టు - 17 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**విద్యార్థులు అందరూ ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు, పప్పులు, బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. గడువు తేదీని పరిశీలించారు.మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు.



విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ సీఈసీ తరగతి గదికి వెళ్లారు. భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. ఇప్పటి నుంచే అన్ని పాఠ్యాంశాల ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. లక్ష్యంతో విద్యాభ్యాసం చేయాలని, తాము అనుకున్న కొలువులు, స్వయం ఉపాధిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలని సూచించారు. విద్యాలయంలో అందించే పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.

# అందోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి




**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 17 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపేందుకు సోమవారం అందోల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ తిరుపతితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రజా ఫిర్యాదు లు స్వీకరించిన

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా, ఆగస్టు 17:**ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 113 దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్,భూ సమస్యలు,ఇందిరమ్మ ఇండ్లు,సంబంధిత శాఖలకు సంబంధించి దరకాస్తు లను స్వీకరించారు.ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి,వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్



ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని,ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని,శాఖల వారిగా పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇక నుంచి ప్రతి మండలం లో ఏం పి డి ఓ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించ బడుతుందని,మండలాల లో ఉండే ప్రజలు ప్రతి సోమవారం మండలాల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని' మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమం లో బాగంగా జిల్లాకు ఉన్న లక్ష్యం మేరకు సంబంధిత అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి ,ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,జడ్ పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ ఓ స్వర్ణ లత,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలు చేయాలి

- మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్, ఆగస్టు 17(ప్రజా వాణి):-** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మేడ్చల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారు. బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అనుషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందించాలని కోరారు.పథకాలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న జమ్మికుంట మున్సిపల్ అధికారులుకు ఘనంగా సన్మానం

- మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్
- ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు పొందిన మున్సిపల్ మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి ని ఆర్ఐ భాస్కర్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్




**జమ్మికుంట ఆగస్టు 17 (ప్రజావాణి)** ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడి నా ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న జమ్మికుంట మున్సిపల్ అధికారులు మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి కి ఆర్ఐ భాస్కర్ కి హార్దిక శుభాకాంక్షలు హార్దిక శుభాకాంక్షలు ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మేనేజర్ ఆర్ఐ అవార్డ్స్ అందుకోవడం చాలా సంతోషకరం రానున్న రోజులలో ప్రజలకు మరింత సేవను అందించి ఉన్నత స్థానంలో ఉండి మరిన్ని ఇలాంటి అవార్డ్స్ అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకమారు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలి

- సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్.





**ప్రజావాణి, రాజన్న సిరిసిల్ల** :మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని సోమవారం తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగది, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన ఆహారం అందించాలని సూచించారు.వంటగది, భోజనశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందుకున్న వెంగల్ రెడ్డికి ఘన సన్మానం




**ప్రజావాణి, రాజన్న సిరిసిల్ల** ఎన్ డి పి సి ఎల్ అసిస్టెంట్ లైన్‌మెన్ వెంగల్ రెడ్డి కి ఆగస్టు 15న బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం రోజు ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో గ్రామ ప్రజలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంగల్ రెడ్డి సేవలను అభినందిస్తూ పలువురు నాయకులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బైతి నవీన్, కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, అంతడుపుల మంజుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో లోపించిన మౌలిక వసతులు:

- విద్యార్థుల భద్రత, పరిశుభ్రతపై ఆందోళన
- ప్రజావాణిలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఫిర్యాదు




**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 16(ప్రజావాణి):** మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వసతులు కల్పించాలని ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి కోరారు. ఈ మేరకు ఆయన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి సోమవారం రోజున ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.... మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ (ప్రహరీ గోడలు) లేకపోవడం వల్ల వీధి కుక్కలు స్కూల్ ప్రాంగణంలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేసే ప్రమాదం పొంచి ఉందన్నారు. అలాగే ఉన్నత పాఠశాలల్లో స్కావెంజర్లు(శుభ్రపరిచేవారు) లేకపోవడంతో మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రం చేయక తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని, విద్యార్థులు అపరిశుభ్రత వాతావరణంలో రోగాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టి, పరిశుభ్రత నిమిత్తం స్కావెంజర్లను నియమించి మౌలిక వసతులు కల్పించాలని కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి




**చిలుకూరు ఆగస్టు17 (ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 16 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు తెలిపారు. రెవెన్యూ శాఖలో భూ సమస్యలు,సాగునీరు విడుదల చేయాలని రైతులు అర్జీలు అందజేశారు. దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి రసీదులు అందజేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ ధ్రువకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పై విమర్శలు సరికాదు

- యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు గారికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని విమర్శించే స్థాయి లేదు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉనికి కోసం మాత్రమే మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు గారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి బాధ్యత నాదే పూర్తి చెయ్యకపోయినా బాధ్యత నాదే అని స్పష్టం చేసిన దమ్మున్న నాయకుడు మా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు అని స్పష్టం చేశారు.హుస్నాబాద్ లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గారు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్.గత పదేళ్లు అధికారంలో ఉన్న మీరు మీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చెయ్యలేదో ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదో,రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరియు మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గారు నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.గత పదేళ్ళలో అభివృద్ధికి నోచుకోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం లో నిలిపే విధంగా అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల కోసం గ్రామాలు మరియు పట్టణాల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలతో నిధులు తీసుకువచ్చి విద్యా వైద్యం పర్యాటక రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తూ ప్రత్యేక చొరవతో నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్రం లోనే ముందు వుండేలా చేసేందుకు రోజుకి 18 గంటల కృషి చేస్తున్నా నాయకుడు పొన్నం ప్రభాకర్ గారు అని నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అన్నారు.నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే మెగా జాబ్ మేళాల కార్యక్రమం నిర్వహిస్తూ నియోజకవర్గ విద్యార్థుల కోసం యూనివర్సిటీని కూడా స్థాపించారు గౌరవెల్లి ప్రాజెక్టు పనుల్లో కీలకమైన కాలువల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.237 కోట్లు విడుదల చేసిందని,ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రజా ప్రభుత్వానికి మరియు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని తెలిపారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా సతీష్ బాబు గారు..?హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.అని అన్నారు హుస్నాబాద్‌లో నిర్మాణమవుతున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి,పీజీ మెడికల్ కాలేజీ మంజూరు,తంగళ్లపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, హుస్నాబాద్--కరీంనగర్ ఫోర్‌లేన్ రహదారి,అక్కన్నపేట--హుస్నాబాద్ ఫోర్‌లేన్ రహదారి,కొత్తచెరువు--పల్లెచెరువు పునరుద్ధరణ పనులు,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు మీకు కనిపించడం లేదా..నియోజకవర్గంలో ఏ గ్రామానికి పోయిన పేద ప్రజలు నిర్మించిన 3500 ఇందిరమ్మ ఇండ్లు కనిపించడం లేదా సతీష్ బాబు గారు.?అని ప్రశ్నించారు హుస్నాబాద్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సతీష్ బాబు గారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'గ్రహణం'!

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై హైకోర్టు స్టేతో లబ్ధిదారుల్లో ఆందోళన.
- పెండింగ్ దరఖాస్తులతో పే ద తల్లిదండ్రుల కంటిమీద కునుకు కరువైంది.
- తక్షణమే కోర్టు స్టే తొలగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.
- కేసముద్రం తహసీల్దార్‌కు బీఆర్ఎస్ మండల శాఖ వినతిపత్రం.






**కేసముద్రం ఆగష్టు 17,ప్రజావాణి.** తెలంగాణలో లక్షలాది పేద కుటుంబాలకు కొండంత అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుకు ఆటంకాలు ఎదురవడంతో పేద తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆడపిల్ల పెళ్లి చేసి అప్పులపాలు కాకుండా కాపాడే ఈ నిరుపేద సంక్షేమ పథకాలపై హైకోర్టు మధ్యంతర స్టే విధించడంతో భవిష్యత్తుపై లబ్ధిదారుల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో నిరుపేదల పక్షాన నిలిచి, పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలంటూ బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

**న్యాయమైన పోరాటం.. పేదల ఆవేదన.**

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కేవలం రాజకీయ పథకాలు కావు.. అవి పేద కుటుంబాల ఆత్మగౌరవ ప్రతీకలు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లి ఖర్చుల కోసం అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే బాధలను ఈ పథకాలు తప్పించాయి. ఇప్పుడు కోర్టు స్టే నెపంతో లేదా ప్రభుత్వ అలసత్వం వల్ల ఈ సాయం నిలిచిపోతే, పేద తల్లుల కడుపు కోత మిగులుతుంది. ఇప్పటికే పెళ్లిళ్లు నిశ్చయమై, దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న వందలాది కుటుంబాలు కేసముద్రం మండలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. అందువల్ల ఈ పథకాలను కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్ చేస్తున్న ఈ పోరాటం ముమ్మాటికీ న్యాయబద్ధమైనది, ప్రజావసరమైనది.

**ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి - బీఆర్ఎస్ డిమాండ్.**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం కోర్టులో బలమైన వాదనలు వినిపించి ఈ స్టేను తక్షణమే తొలగించేలా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన "తులం బంగారం" హామీని కూడా దీనికి జత చేసి లబ్ధిదారులకు తక్షణమే అందించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం తన స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. పేదలకు న్యాయం జరిగే వరకు తాము లబ్ధిదారుల పక్షాన ఉండి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రావుల వినయ్ రెడ్డి,పాయిరాల శరత్ యాదవ్, బెరువాడ సర్పంచి ఈసం లక్ష్మీనారాయణ, బి ఆర్ఎస్ నాయకులు పోలు వెంకన్న, కొమ్ము రాహుల్, మేకల సురేష్, బానోత్ దేవేందర్, లక్ష్మీనారాయణ, యాకమల్లు, తో పాటు పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్

- తహసిల్దార్ ఎమ్మార్వో వినతి పత్రం
- బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తహసిల్దార్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ వ మాజీమున్సిపల్ చైర్మన్ సొసైటీ చైర్మన్






**జమ్మికుంట ఆగస్టు 17 (ప్రజావాణి)** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ నాయకత్వంలోబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు కేటీఆర్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు తహసిల్దార్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల అమలును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేయూత,వృద్ధాప్య,వికలాంగుల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన మాటలు హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ సింగిల్ రమేష్ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్స్ పొనగంటి రాము సంపత్ రావు పర్లపల్లిరమేష్ భాస్కర్ పార్టీనాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నెల్లికుదురులో ప్రజావాణి ప్రారంభం..

- హాజరైన డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ నితీష్






**ప్రజావాణి, నెల్లికుదురు:** స్థానిక ప్రజా సమస్యలు ఆయా మండలాల పరిధిలోనే పరిష్కారం చూపడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం మండల కేంద్రం నెల్లికుదురు ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభమైంది. దీనికి డిప్యూటీ ట్రైని కలెక్టర్ నితీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎక్కడికి ఎక్కడ పరిష్కరించుకోవడానికి ప్రజావాణి చక్కని వేదిక అన్నారు. ప్రజావాణి ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రాలకు తరలి వెళ్లడం సమయంతో పాటు ఆర్థిక వ్యయం అలసట తో కూడిన ప్రయాస అన్నారు. ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.ప్రజావాణికి 18 దరఖాస్తులు: ఎంపీడీవో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించిన ప్రజావాణికి 18 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. సంబంధిత దరఖాస్తులలో 7 రెవెన్యూ కు చెందినవి,హౌసింగ్ కు సంబంధించినవి 4, విద్య 1, ఎంపీడీవో 2, విద్యుత్ 1, ఏఈ పంచాయితీ రాజ్ విద్యకు సంబంధించిన అప్లికేషన్ ఒకటి1, ఎంపీడీవో కు సంబంధించినవి 2, విద్యుత్ 1, ఐబి డసి ఏ బి 2చెందినవి దరఖాస్తులు ప్రజావాణి కి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ చంద నరేష్, ఎంపీ ఓ అజీమితుల్ల, ఏవో భూక్య మహేందర్, ఎంఈవో రామదాస్, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీపతి,పశువైద్యాధికారి శ్రీనివాస్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల పథకాలను నిర్వీర్యం చేసే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలి

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 17** తెలంగాణలో పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థికభారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద మొదట రూ.51,000 ఆర్థిక సహాయం అందించగా, అనంతరం దానిని రూ.75,116కు, ఆ తర్వాత రూ.1,00,116కు పెంచినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే సహాయం ఆలస్యం కావడం వల్ల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వివాహం జరిగిన తర్వాత కూడా నెలల తరబడి పథకం డబ్బుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ పథకాలను అమలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వంకూడా రాజకీయాలకు అతీతంగా పేద ఆడబిడ్డల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు. జిల్లాలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. పేద ఆడబిడ్డల వివాహాలకు భరోసాగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ టి ఎస్ టి ఎస్ చైర్మన్ రాకేష్ ,జిల్లా గ్రంథాలసంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్,బి ఆర్ ఎస్ నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడలో తాడు ఆట జూదంపై పోలీసుల ఉక్కుపాదం.. ఇద్దరు నిందితుల అరెస్ట్

- భక్తులను లక్ష్యంగా చేసుకున్న మోసగాళ్లకు చెక్.. ఆలయ పరిసరాల్లో జూదం నిర్వహిస్తున్న ఇద్దరు పట్టివేత



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 ఆగష్టు 26** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులను లక్ష్యంగా చేసుకుని "తాడు ఆట" పేరుతో జూదం నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, హనుమకొండ జిల్లా ఐనవోలు గ్రామానికి చెందిన రాయపురం సురేందర్ (42), ఆత్మకూరు గ్రామానికి చెందిన పల్లకొండ దేవేందర్ (33) వేములవాడకు వచ్చే భక్తులను ఆకర్షించి తాడు ఆట పేరుతో జూదం నిర్వహిస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు తాడు ఆట నిర్వహిస్తున్న ప్రదేశంపై దాడి నిర్వహించారు.దాడి సందర్భంగా నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి తాడు ఆట నిర్వహించేందుకు ఉపయోగిస్తున్న సామగ్రి, అప్సర పెన్సిళ్లు, నగదు రూ.2,000 స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ, ఆలయ ప్రాంతాల్లో భక్తులను మోసం చేయడం, జూదం నిర్వహించడం, ఇతర చిన్నచిన్న నేరాలకు పాల్పడటం వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. భక్తుల భద్రత, ప్రశాంత వాతావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. పోలీసుల అప్రమత్తతతో భక్తులను మోసం చేస్తున్న నిందితులు పట్టుబడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి

- పోషకాహారం తీసుకోవాలి
- ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ కేజీబీవీ లో జిల్లా కలెక్టర్ తనిఖీ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 17 ఆగస్ట్ 26** విద్యార్థులు అందరూ ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు, పప్పులు, బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. గడువు తేదీని పరిశీలించారు.మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ సీఈసీ తరగతి గదికి వెళ్లారు. భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. ఇప్పటి నుంచే అన్ని పాఠ్యాంశాల ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. లక్ష్యంతో విద్యాభ్యాసం చేయాలని, తాము అనుకున్న కొలువులు, స్వయం ఉపాధిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలని సూచించారు. విద్యాలయంలో అందించే పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.

# తండా నుంచి జిల్లా పీఠం దాకా... రవి నాయక్ ప్రజా ప్రస్థానానికి దక్కిన అత్యున్నత గౌరవం!

- మహబూబాబాద్ జిల్లా సర్పంచుల సంఘం జేఏసీ చైర్మన్‌గా 'బిచ్యనాయక్ తండా' సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక.. ప్రజాసేవకు పట్టం కట్టిన జిల్లా సర్పంచులు.






**కేసముద్రం ఆగష్టు 17,ప్రజావాణి.** నాయకత్వం అంటే కేవలం పదవి కాదు.. వందలాది మంది నమ్మకం. సమస్యల సుడిగుండంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న సర్పంచుల గొంతుకగా నిలబడేందుకు ఒక బలమైన హృదయం కావాలి. సరిగ్గా అలాంటి ప్రజాభిమానం ఉన్న నాయకుడు, బిచ్యనాయక్ తండా సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ ను మహబూబాబాద్ జిల్లా సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్ష పీఠం వరించింది. కేవలం ఒక గ్రామానికి పరిమితమైన ఆయన సేవలను గుర్తించి, జిల్లావ్యాప్తంగా ఉన్న సర్పంచులంతా ఏకతాటిపైకి వచ్చి ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో సరికొత్త సంచలనంగా మారింది.

**నమ్మకానికి నిలువెత్తు రూపం... రవి నాయక్.**

గ్రామ పంచాయతీల మనుగడ కోసం, సర్పంచుల హక్కుల కోసం స్థానిక సంస్థల ప్రతినిధులు నిరంతరం పోరాటాలు చేస్తున్న తరుణంలో ఈ ఎన్నిక జరిగింది. రవి నాయక్ కేవలం ఒక అధికారిక పదవిని మాత్రమే అందుకోలేదు.జిల్లాలోని వందలాది మంది సర్పంచుల భరోసాను తన భుజాలపై వేసుకున్నారు.బిచ్యనాయక్ తండా సర్పంచ్‌గా ఆయన చేసిన గ్రామీణ అభివృద్ధి, నిరుపేదల సమస్యలపై ఆయనకున్న తపన, నిష్కల్మషమైన ప్రజాసేవే నేడు ఆయనను ఈ ఉన్నత స్థానంలో నిలబెట్టాయి.

**అధిష్టానం ఏరికోరి అప్పగించిన బాధ్యత పెద్ద.**

పత్రికల విశ్లేషణల ప్రకారం.. ఈ పదవి రవి నాయక్ ని వెతుక్కుంటూ రావడానికి ప్రధాన కారణం ఆయనకున్న ప్రజాదరణ మరియు సమర్థత మాత్రమే. ఆయన మాటలో నిజాయితీ ఉంది, చేసే పనిలో నిబద్ధత ఉంది. జిల్లా సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగల ధీశాలి రవి నాయక్ అని తోటి ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో కొనియాడారు. సర్పంచుల సంఘం జేఏసీ జిల్లా బాధ్యతలను ఆయనకు అప్పగించడం ద్వారా.. జిల్లాలో సర్పంచుల పోరాటాలకు ఒక సరైన మార్గదర్శి దొరికినట్లయింది.రవి నాయక్ గారు మహబూబాబాద్ జిల్లా సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనే వార్త తెలియగానే జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన అభిమానులు, తోటి సర్పంచులు మరియు బిచ్యనాయక్ తండా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రజాసేవనే శ్వాసగా బతుకుతున్న రవి నాయక్ నాయకత్వంలో మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాలు మరింత ప్రగతిపథంలో దూసుకుపోవాలని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము.

# నాగారం గ్రామంలో మద్యపాన నిషేధం



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మండలం నాగారం గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి మరియు పంచాయతీ పాలకవర్గం గ్రామంలో పూర్తిస్థాయి మద్య నిషేధం విధిస్తూ పాలకవర్గం తీర్మానం చేశారు గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధ తీర్మానం కాపీలను మంథని ఎస్సై సందీప్ కుమార్ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు తీర్మాన కాపీని అందజేశారు ఈ సందర్భంగా నాగారం గ్రామ సర్పంచ్ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామములో బెల్ట్ షాపులు 6 ఉన్నాయని ఈ బెల్ట్ షాపుల వల్ల గ్రామ ప్రజలు యువత మద్యం మత్తుకు అలవాటై ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్ర నష్టాల పాలవుతున్నారని తాగుడుకు బానిసయి తన కుటుంబాలను వివిధ గొడవలకు ఇబ్బంది పెడుతున్నారని గ్రామంలో యువత మద్యం మత్తుకు బానిసై భార్యలను తల్లిదండ్రులను కొట్టడం తిట్టడం లాంటి పనులు చేస్తూ యువత పెడదారి పడుతున్నారని గ్రామసభలో మద్యపాన నిషేధంపై గ్రామ ప్రజలందరి సమక్షంలో నిర్ణయం తీసుకొని తీర్మానం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి తెలిపారు గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే 50వేల రూపాయలు జరిమానా విధిస్తామని మద్యం అమ్ముతున్నట్లు ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే వారికి ఐదు వేల రూపాయలు పారితోషకం అందిస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ ఉపసర్పంచ్ ఎరుకల లలిత వార్డ్ సభ్యులు బూడిద తిరుపతి రాజశేఖర్ దాసరి రవీందర్ బూ డిద శ్రీకాంత్ భాగ్యలక్ష్మి శైలజ అనసూయ సత్యమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు

- జూనియర్ కళాశాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ బి. రామ్‌రెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 17**

పెద్దపల్లి: ఈ నెల 19న మంత్రుల పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి జూనియర్ కళాశాలలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ఐపీఎస్ సోమవారం పరిశీలించారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాలను పరిశీలించిన డీసీపీ.. వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రవేశించే మార్గాలతో పాటు బందోబస్తు సిబ్బంది విధులపై అధికారులతో చర్చించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డీసీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# ఫారం ఫండ్ పనుల తనిఖీ





**చిన్నశంకరంపేట, ఆగస్టు17, మనప్రజావాణి:** హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ విజయ్ రావు చిన్నశంకరంపేట మండలం లోని సంగాయపల్లి, గజగట్లపల్లి, ప్యాటగడ్డ గ్రామాల్లో జలసీరి పథకం కింద చేపట్టిన ఫారం పాండ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతుల వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం జలసీరి పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణాన్ని చేపట్టింది. దీని ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు వేసవిలో సాగునీరు అందుబాటు లో ఉంటుంది. తనిఖీ సందర్భంగా ఫారం పాండ్ ల పరిమాణం, లోతు, గట్టు బలం, ఇన్ లెట్-అవుట్ లెట్ పనులను విజయ్ రావు క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రమాణాల ప్రకారం నాణ్యతగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కర్నె గంగాధర్, లావణ్య చత్రు ఏపీవో రాజ్ కుమార్, ఇంజనీర్ కన్సల్ట్ సంపత్కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరహారదీక్ష



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 17 (ప్రజావాణి న్యూస్) :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో రాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా లో సీపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ లో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భ విష్యత్తు ప్రశ్నార్థకంగామారిందన్నారు దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు. 2014 లో మోడీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 12 ఏండ్లు గడుస్తు న్నప్పటికీ ఉద్యోగాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారని కేంద్ర మంతృత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఐటి రంగంలో వేలసంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా 62వేల ఉద్యోగాలనుమాత్రమే భర్తీ చేసిందన్నారు 20వేల కానిస్టేబుల్ పోస్టులకు ఖాళీలు ఉంటే 7వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ శాఖలో సుమారు 9వేల మంది పదవి విరమణ పొందుతున్నారు. తెలంగాణలో 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లక్షల రూపాయలు ఖర్చుచేసి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రె స్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 11 వేల కోట్ల స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని ఈనెల 20న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నిర్వహించే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సామెల్ కందుకూరి జగన్ జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ల జంగయ్య బుగ్గరాములు అం జయ్య రావుల జంగయ్య కిషన్ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ నాయకులు విజయమ్మ ఇందిరా స్వప్న ఆనంద్ శంకర్ నర్సింహ చందు నాయక్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య గజ్జల మహేష్ లింగం ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ తరంగ్ శ్రీకాంత్ మణి బన్నీరాం చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 200 స్టీల్ గ్లాసుల వితరణ...!

- రాగిజావ కోసం స్టీల్ గ్లాసులు అందజేత - ఆవోపా చొరవ.
- దీక్షిత-సాయి శ్రవణ్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విరాళం.



//వేములవాడ// ఆగస్టు - 17 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి. వేములవాడ ఆవోపా యూనిట్ చొరవతో వేములవాడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు 200 స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. గుండ అశోక్–లతాశ్రీ దంపతులు తమ కుమార్తె దీక్షిత – సాయి శ్రవణ్ ల వివాహ మహోత్సవం సందర్భంగా పాఠశాలలో రాగిజావ తాగేందుకు గ్లాసులు అందించాలని ఆవోపా యూనిట్ కోరింది. దీనికి సానుకూలంగా స్పందించిన దంపతులు సోమవారం పాఠశాలకు వచ్చి సుమారు 6000 రూపాయల విలువైన 200 స్టీల్ గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మా యూనిట్ పక్షాన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. మేము కోరగానే స్పందించి సహాయం చేసిన గుండ అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు" తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్ది సత్యనారాయణ, మంటప హనుమాన్ భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు, మురికి కృష్ణ, గుండసామంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన అతిథులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# రూ.18,500కు కోడె.. దేవురావు సొంతం



ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 17(సిర్పూర్ టి): మండలం లోని పారిగాం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కోడె వేలం పాట ఆసక్తికరంగా సాగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు వేలం ప్రక్రియ ప్రారంభమైంది. పంచాయతీ కార్యదర్శి రాహుల్ నిర్ణయించిన రూ.5 వేల కనీస ధరతో వేలం మొదలైంది. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి రూ.500 డిపాజిట్ తీసుకున్నారు. వేలం ప్రారంభమైన అనంతరం పలువురు ఆసక్తిదారులు కోడెను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. ఒక్కోసారి ధర పెంచుతూ వేలం కొనసాగించారు. చివరకు పారిగాం గ్రామానికి చెందిన ఎకొన్కర్ దేవురావు అత్యధికంగా రూ.18,500 ధరను ప్రకటించి విజేతగా నిలిచారు. దీంతో కోడెను రూ.18,500కు దేవురావు దక్కించుకున్నారు. వేలం ప్రక్రియ పూర్తయిన అనంతరం పంచాయతీ అధికారులు నిబంధనల మేరకు కోడెను విజేత ఎకొన్కర్ దేవురావుకు అప్పగించారు. వేలంలో పాల్గొన్న వారిలో విజేత మినహా మిగతా వ్యక్తులు చెల్లించిన రూ.500 డిపాజిట్ మొత్తాన్ని తిరిగి అందజేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. పంచాయతీ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వేలం ద్వారా గ్రామపంచాయతీకి రూ.18,500 ఆదాయం సమకూరింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ దివ్యాలింగం గౌడ్



చిన్నశంకరంపేట,ఆగస్టు17, మన ప్రజావాణి: మండల పరిధిలోని మడూర్ గ్రామంలో సోమవారం ఉదయం 3.00 గంటలకు అనారోగ్యం కారణంగా పెండేల పెంటయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మడూర్ సర్పంచ్ దివ్యాలింగం గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాగగోని సురేష్ గౌడ్, సిద్దిరాములు, బండారు శంకర్, చంద్రం, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న గుల్లి సంపత్

- ఆరేళ్లుగా వేధిస్తున్నారంటూ సూసైడ్ నోట్ లభ్యం
- ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు



జమ్మికుంట ఆగస్టు 17 (ప్రజావాణి) జమ్మికుంట మున్సిపల్. పరిధిలోని అంబేద్కర్. కాలనీలో కుటుంబ కలహాలు ఆస్తి వివాదాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన సోమవారం జమ్మికుంటలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంకరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుల్లి సంపత్ అనే వ్యక్తి స్థానిక రైల్వే ట్రాక్‌పై రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నారు ఘటనా స్థలంలో ఆయన రాసిన సూసైడ్ నోట్ లభ్యమైందిగత ఆరు సంవత్సరాలుగా తన తమ్ముడు రవితో పాటు తల్లిదండ్రులు తనను తీవ్రంగా మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని సంపత్ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారుతన తమ్ముడు రవి తక్షణమే ఇంటిని ఖాళీ చేసి వెళ్లాలని తన ఇంటిని తన పిల్లలకే చెందేలా చూడాలని న్యాయవాదినిపెద్దలను కోరారు తన పిల్లలను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని వేడుకుంటూ బంధుమిత్రులు వార్డు ప్రజలు తనను క్షమించాలని లేఖలో రాసుకొచ్చారుసమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు సూసైడ్ నోట్‌ను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది కుటుంబ సభ్యులు తెలిపారు

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్



జమ్మికుంట ఆగస్టు 17 (ప్రజావాణి):రేపు సాయంత్రం 4 గంటలకు నగరం నడిబొడ్డున సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ రోజు హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో విగ్రహ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతు గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టించాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో కుడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాదించుకోవాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సభలో కుడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గీత వృత్తి దారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు గత మూడు సంవత్సరాలు గా గీత వృత్తిదారుల ఎక్సగ్రేషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని అలాగే జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలని అలాగే 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్సగ్రేషియా ను 2లక్షలకు పెంచాలని 5 లక్షలది 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్లి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది తిరిగి పునరుద్దరిశీచాలని వీరస్వామి గౌడ్ అన్నారు ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొన్నశీ ప్రభాకర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మశీత్రులు ఏమ్మెల్యే లు ఎంపీలు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రేజిడెంట్ పల్సశీ సోమన్న గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నశీ బిక్షపతి గౌడ్ రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అంటున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

- సెప్టెంబర్ ఒకటో తేదీ న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- రైతులు, యువత, విద్యార్థులు, కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం
- చేవెళ్లలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులర్పించి సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం
- సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం



చేవెళ్ల ఆగస్టు 17 (ప్రజావాణి, ) రంగారెడ్డి జిల్లా, చేవెళ్లలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బహుజన మేధావి, సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని, వ్యవసాయ రంగం తీవ్రసంక్షోభాన్నిఎదుర్కొంటోందని అన్నారు. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని సత్యం విమర్శించారు. చదువుకున్న లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలు వంటి ఘటనల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు, స్వతంత్ర సంస్థల పనితీరుపై ప్రజల్లో ఆందోళన నెలకొందని సత్యం అన్నారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి ప్రయత్నాలు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాలను అణచివేయడం కాకుండా, ప్రజల డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందని సత్యం పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు, రైతుల సమస్యల పరిష్కారం, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళలకు ఇచ్చిన హామీల అమలు తదితర అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలని, ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ, భూముల సమస్యలపై రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సత్యం కోరారు. రైతుల హక్కులకు భంగం కలిగించే విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. సీపీఐ ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు నెల్లికంటి సత్యం అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాటాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ఉధృతం చేయాలి

సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రంగారెడ్డి జిల్లా: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శించారు. రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధానాలను అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు.

సీపీఐ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన ఐదు రోజుల బస్సు యాత్రలో భాగంగా ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జంగయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజల సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శివార్ల ప్రాంతాల నుంచి ప్రారంభమైన ఈ యాత్ర జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు.

సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం**

ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని జంగయ్య గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా కొనసాగుతోందని అన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని తెలిపారు.

విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి దేశ ప్రజలకు ప్రయోజనం కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని జంగయ్య విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకింగ్ వ్యవస్థ, ఎల్ఐసీ, విమానాశ్రయాలు వంటి ప్రజా ఆస్తులను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లో కేంద్రీకరించే విధానాలను సీపీఐ వ్యతిరేకిస్తుందని, ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**రైతులు, యువత, విద్యార్థుల సమస్యలపై పోరాటం**

రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతుల రుణభారం, రైతు ఆత్మహత్యల నివారణ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని జంగయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయకుండా దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలు వంటి ఘటనల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రత వంటి మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని అన్నారు.

**మతం, కులం పేరుతో విభజన రాజకీయాలు వద్దు**

ఎన్నికల సమయంలో మతం, కులం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ అసలు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జంగయ్య విమర్శించారు. ప్రజలకు అవసరమైన ఉద్యోగాలు, ఉపాధి, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, ధరల పెరుగుదల వంటి అంశాలపై రాజకీయ పార్టీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడేందుకు ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆగస్టు 20న ముగింపు సభను అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని గుంటూరు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు గారు హాజరవుతారని ఆయన తెలిపారు ప్రారంభ సభ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి బుద్ధుల జంగయ్య ఓ యాదయ్య టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం సామెడి శేఖర్ రెడ్డి వడ్ల సత్యనారాయణ యాదగిరి పల్నాటి యాదయ్య శ్రీదేవి ప్రజానాట్యమండలి సుధాకర్ క్రాంతి వంశీ వర్ధన్ రెడ్డి మంజుల సత్తిరెడ్డి కే శ్రీనివాస్ పాలమాకుల శ్రీశైలం పి సుధీర్ సుధాకర్ గౌడ్ , మక్బూల్ కె చంద్ యాదవ్ కే వెంకటస్వామి ఎస్ మల్లేష్, జీ అంజయ్య బాబురావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వీరాభిమాని సినిమా పోస్టర్ ఆవిష్కరణ...

- పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్.
- దరిపల్లి అనంతరాములు ఆశీస్సులతో తెర కెక్కుతున్న చిత్రం.
- ప్రొడ్యూసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్-ఎస్.కే రెహమాన్-డైరెక్టర్ దోమకొండ రాంబాబు.



ఆగస్టు 17 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి సామాజిక , రాజకీయ నేపథ్యంతో పాటు యువతకు స్ఫూర్తినిచ్చే కథాంశంతో రూపొందు తున్న 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ చిత్రానికి ప్రొడ్యూసర్‌గా దరిపల్లి ప్రవీణ్ కుమార్ , డైరెక్టర్‌గా దోమకొండ రాంబాబు వ్యవ హరిస్తున్నారు. రాష్ట్ర నీటిపారుదల , సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , ప్రభుత్వ విప్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ బాలు నాయక్ , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ , ప్రేక్షకులను అలరించడంతో పాటు సమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా 'వీరాభిమాని' చిత్రాన్ని రూపొంది స్తున్నట్లు తెలిపారు. కథ , కథనం ,పాత్రల రూప కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని , అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా సినిమాను తెరకెక్కిస్తున్నామని చెప్పారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ 'వీరాభిమాని' కథాంశం ప్రేక్షకుల కు కొత్త అనుభూతిని అందించే విధంగా ఉంటుందని తెలిపారు. కథకు అనుగుణంగా నటీనటుల ఎంపిక , సాంకేతిక నిపుణుల సహకారంతో సినిమాను నాణ్యతతో తెరకెక్కి స్తున్నామని చెప్పారు. వీరాభిమాని చిత్రం దర్శక నిర్మాతలు బోనగిరి వ్యక్తులు అవడం గొప్ప విషయం అని మంత్రులు శాసనసభ్యులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రముఖులు చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'వీరాభిమాని' సినిమా మంచి విజయం సాధించి నిర్మాత , దర్శకులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు , అభిమానులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు , సినీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట ఎస్సీబీ హాస్టల్‌లో విద్యార్థులకు షూస్, దుస్తులు, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ





**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 17 (జోగిపేట )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండల్ జోగిపేటలో ఎస్సీబీ హాస్టల్‌లో విద్యార్థులకు షూస్, డ్రెస్సులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, మైనార్టీ యూత్ లీడర్ చోటు ఖాన్, మహేష్ కుమార్, రాజు తదితరులు పాల్గొని విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారి చదువుకు, రోజువారీ అవసరాలకు సహకారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

- సర్పంచ్ వరస. మంగమ్మ





**బూర్గంపాడు( ప్రజావాణి ), న్యూస్ ఆగస్టు,17,.** ఉప్పుసాక గ్రామంలోని యం పి పి ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ వరస.మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రముఖ రాజకీయ,ఆర్థికవేత్త తేజావత్.జానకిరామ్ గారి సహకారంతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యతను వివరించి, పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యా పరంగా చేయూత అందించేందుకు ముందుకు వచ్చిన తేజావత్ జానకిరామ్ గారికి సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వరస. మంగమ్మ , ఉప సర్పంచ్ పొదెం. సుధాకర్ వార్డు మెంబర్లు కొరసా.వెంకటేశ్వర్లు,అజ్మీర బాబురావు, మడకం. అరుణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునవత్. చందు, భీల్య , గ్రామస్తులు, భూక్యా ప్రసాద్,గుగులోత్ చిన్నవీరు, సురేష్ గ్రామపంచాయతీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి.

- అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 28 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 03, ఇందిరమ్మ ఇండ్లకు 05, పెన్షన్లకు 07, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే"ప్రజావాణి"

- తహసీల్దార్ ఎంపీడీవో
- ఇనుగుర్తిలో ప్రారంభమైన ప్రజావాణి



**ప్రజావాణి,ఇనుగుర్తి:** ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మండల స్థాయిలో ప్రజావాణి కి శ్రీకారం చుట్టిందని తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు,ఎంపీడీవో పార్థసారథి అన్నారు. మండల కేంద్రం ఇనుగుర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. దీనికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు స్థానికంగా వారికి ఉన్న సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రజావాణిలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎనిమిది దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. వీటిని ఆన్లైన్ చేసి ఉన్నతాధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై పి.నరేష్, ఎంఈఓ వెన్న వెంకటరెడ్డి తో పాటు మరో 18 శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 136 ఫిర్యాదులు

- ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి. రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి :



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 17 (ప్రజావాణి న్యూస్) :** నియోజకవర్గం లోని కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈసందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 60, ఇతర శాఖలు 76 మొత్తం దరఖస్తులు అందాయి ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాకు మహర్దశ

- ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు
- ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ
- మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మెదక్, జిల్లా బ్యూరో మన ప్రజావాణి.ఆగస్టు 17:** చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తాయని గనుల, భూగర్భ, ఉపాధి కార్మిక, పారిశ్రామిక శాఖల ఇన్‌చార్జి మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.మెదక్ పట్టణంలోని చారిత్రక ఖిల్లాపై భారత తపాలా శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ కవర్, స్టాంప్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చారిత్రక వారసత్వానికి గుర్తింపు**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మెదక్ ఖిల్లాకు ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. పురాతన కాలంలో నిర్మించిన ఈ ఖిల్లా పేరుతో ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు పోస్టల్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ కింద ఖిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని, కేంద్ర పర్యాటక శాఖ నుంచి నిధులు తీసుకువచ్చేందుకు ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు.

**మెదక్ పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని మంత్రి విమర్శించారు. మెదక్‌ను పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెదక్ చర్చి అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటక రంగంలో మెదక్ జిల్లాకు మరింత గుర్తింపు తీసుకువస్తామని స్పష్టం చేశారు.

**మెతుకు సీమకు ఘన చరిత్ర**

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రాచుర్యాన్ని గుర్తించి భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోస్టల్ స్టాంప్, కవర్‌ను ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పురాతన కట్టడంగా పేరొందిన మెదక్ కోటను స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

కాకతీయుల కాలంలో మెదక్ ప్రాంతాన్ని లి'మెతుకు సీమ'లిగా పిలిచేవారని రఘునందన్ రావు తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతంలో పండిన వరి ధాన్యంతో కాకతీయ రాజులకు అన్నం పెట్టిన ప్రాంతం కావడంతో మెతుకు సీమగా పేరు.వచ్చిందన్నారు. అనేక రాజకీయ కారణాలు, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల జిల్లా అభివృద్ధి వెనుకబడిందని పేర్కొన్నారు.

ఒక దశలో మెతుకు సీమ జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రజలు నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. చివరకు ప్రజల పోరాట ఫలితంగా మెదక్ జిల్లా సాధించుకోవడం జరిగిందన్నారు.

అధికారుల హాజరు

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్న కుమార్, పోస్టల్ శాఖ అధికారులు, మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగంపై ఉక్కుపాదం

- సీఎంఆర్ బకాయిల వసూళ్లకు కఠిన చర్యలు:
- జిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 17**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రములోని 38 మంది రైస్ మిల్లర్ల వద్ద రూ.238 కోట్ల బకాయిలు 7 క్రిమినల్ కేసులు నమోదు.. ఒకరిపై పీడీ యాక్ట్ 31 మిల్లుల్లో పంచనామా ప్రక్రియ కొనసాగింపు ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని, నిబంధనల ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి 38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ.238 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, తరలింపు, లెక్కల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ రికార్డులను పరిశీలిస్తున్నారని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వ ధాన్యానికి సంబంధించి 7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరో 31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

**ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం**

ప్రభుత్వ ధాన్యం ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఆస్తి అని కలెక్టర్ స్పష్టం చేశారు. కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం మిల్లింగ్ చేసి, నిర్ణీత సీఎంఆర్‌ను



ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందన్నారు. ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.

**లక్ష్మీ ఇండస్ట్రీస్‌పై తనిఖీల్లో కీలక అంశాలు**

సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మీ ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, 25 శాతం పెనాల్టీతో కలిపి రూ.24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తం ఉన్నట్లు పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో సంబంధిత మిల్లర్ ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా లెక్కించకపోవడం, సీఎంఆర్‌ను అందించకపోవడం వంటి అంశాలపై టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

**రికార్డుల పరిశీలన**

అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను సమగ్రంగా పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**బకాయిల వసూలుకు చర్యలు**

ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బకాయిల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా తనిఖీలు, పంచనామాలు, రికార్డుల పరిశీలన నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్‌ను సకాలంలో అందించడంతో పాటు, బకాయిలను పూర్తిగా వసూలు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు.

# దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ నెంబర్ వన్

- జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్, జిల్లా బ్యూరోమన ప్రజావాణిఆగస్టు 17:** ప్రజా పాలనలో మహిళలు, పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వైఎస్ హయాంలో పావలా వడ్డీ రుణాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేస్తూ, ఇప్పటివరకు మహిళలకు రూ.23 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో పాటు ఈవీ వాహనాలను కూడా అందిస్తున్నామని చెప్పారు.

పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామని, పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో విద్యార్థులకు ఉచిత టిఫిన్ సదుపాయం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి సంక్షేమ పథకం పేదలకు ఉపయోగపడాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.గత ఏడాది మెదక్ జిల్లాకు 3 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఈ ఏడాది మరో 2,500 ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో పెంకుటిళ్లు కనిపించని విధంగా పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నామని, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.పేదలకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ అందిస్తున్నామని మంత్రి







పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు పొందుపరుస్తున్నామని, దేశంలో ఇలాంటి విధానం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. గతంలో రేషన్ కార్డుల విషయంలో జరిగిన అవకతవకలకు ఇకపై అవకాశం ఉండదని స్పష్టం చేశారు.భూగర్భ గనుల శాఖ ద్వారా రూ.1,000 కోట్ల ఆదాయం తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజా సంక్షేమానికి పెద్దపీటమెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం, పేదలకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ సిలిండర్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ట్రైనీ ఆర్డీవో అహ్మద్ మొహమ్మద్, మెదక్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందుకున్న గిరిజన బిడ్డ

- తండా నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు
- ఉద్యమం న ుంచి ప్రజాసేవ వరకు
- సర్పంచ్ నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నిక







**చిన్నశంకరంపేట, ఆగస్టు17,మన ప్రజావాణి:** తండా నుంచి ఉస్మానియా వరకు.. ఉద్యమం నుంచి ప్రజాసేవ వరకు.. సర్పంచ్ నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడి వరకు.. ఇప్పుడు "డాక్టర్"గా మరో ఘనత --- ఇదే హలావత్ మోహన్ నాయక్ విజయ ప్రస్థానం కామారం తండా గ్రామ నివాసి మండలం శంకరంపేట్ ఆర్ మారుమూల గ్రామం గిరిజన నివాసి బిడ్డ తండా నుంచి ఉస్మానియా వరకు.. డాక్టర్ మోహన్ నాయక్ విజయగాథ మారుమూల తండా బిడ్డకు అరుదైన ఘనత.. పీహెచ్డీతో మరో మైలురాయి కష్టాలను మెట్లుగా చేసుకుని.. విద్యను ఆయుధంగా మార్చుకుని.. ఉద్యమకారుడిగా, ప్రజాప్రతినిధిగా ఎదిగి.. నేడు డాక్టర్గా నిలిచిన గిరిజన బిడ్డ --- హలావత్ మోహన్ నాయక్.మారుమూల తండాలో గిరిజన బిడ్డగా పుట్టిన హలావత్ మోహన్ నాయక్ తన జీవిత ప్రస్థానంలో మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగం నుంచి పీహెచ్డీ పట్టా సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.ప్రొఫెసర్ షీలా మిశ్రా గారి పర్యవేక్షణలో "సమకాలీన్ హిందీ నాటకోం మే బౌద్ధ దర్శన్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు.తండా జీవితం నుంచి డాక్టరేట్ వరకు..చిన్ననాటి నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వచ్చిన మోహన్ నాయక్ చదువును తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు. కనీస సౌకర్యాలు లేని తండా వాతావరణం, ఆర్థిక ఇబ్బందులు, భాషాపరమైన సవాళ్లు ఆయన లక్ష్యానికి అడ్డంకులు కాలేకపోయాయి. ప్రతి అవరోధాన్ని అధిగమిస్తూ ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు.తండాలో పుట్టిన ఒక యువకుడు.. ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు చేరి డాక్టర్గా నిలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉన్నాయి.ఉద్యమకారుడిగా.. ప్రజానాయకుడిగా.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో మోహన్ నాయక్ కీలకంగా వ్యవహరించారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ఉద్యమ ప్రస్థానంలో తనదైన ముద్ర వేశారు. అనంతరం కామారం తండా సర్పంచ్గా ఎన్నికై ప్రజలకు సేవలందించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ రావు ఆశీర్వాదంతో సర్పంచుల ఫోరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.ఒక వ్యక్తి విజయం కాదు.. ఓ తరానికి స్ఫూర్తి మోహన్ నాయక్ సాధించిన పీహెచ్డీ కేవలం ఒక విద్యా పట్టా కాదు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు ఒక బలమైన సందేశం."ఎక్కడ పుట్టామన్నది ముఖ్యం కాదు.. ఏ లక్ష్యాన్ని ఎంచుకున్నామన్నదే ముఖ్యం. కష్టపడితే మన కలలను నిజం చేసుకోవచ్చు" అనే విషయాన్ని తన జీవిత ప్రయాణంతో మోహన్ నాయక్ నిరూపించారు.నేడు డాక్టర్ హలావత్ మోహన్ నాయక్గా కొత్త గుర్తింపును సాధించిన ఆయన ప్రయాణం.. తండా యువత నుంచి ఉన్నత విద్యను అభ్యసించే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది."నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు"పీహెచ్డీ పట్టా సాధించిన సందర్భంగా డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించడంలో భాగస్వాములైన గురువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు, తన ఎదుగుదలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పందుల బెడద నుండి పత్తిపాక ను కాపాడగలరు

- ప్రజావాణిలో పిర్యాదు చేసిన పాలకవర్గం..



**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో పందులను పెంచుకునే యజమానులపై చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సాయి కృష్ణ కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. పత్తిపాక గ్రామంలో పందులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయని, వీటివల్ల అనేక రకాల రోగాలు వస్తున్నాయని తెలిపారు. పందుల ను పోషించుకునే యజమానులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసి నోటీస్ ఇచ్చి ఊరవతల పందులు నివసించడానికి గృహాలు ఏర్పాటు చేయాలని తెలియజేసినప్పటికీ వారు గ్రామపంచాయతీ తీర్మానాన్ని, నోటీసును లెక్కచేయకుండా దిక్కరించడం జరిగిందని తెలిపారు. పత్తిపాక గ్రామంలో ప్రతి వాడకు పందులు విపరీతంగా తిరుగుతున్నాయని వీటివల్ల చిన్న పిల్లలకు వృద్ధులకు రకరకాల రోగాలు . వచ్చే అవకాశం ఉంది ఈ పందుల యజమానులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ పందులను ఊరు అవతల ఉండే విధంగా చొరవ తీసుకోవాలని అధికారుల ను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తుడుం రాజు మొదటి వార్డు సభ్యులు నాలికె వీర ప్రతాప్, ఏడవ వార్డు సభ్యులు గజ్జి రమేష్ ఎనిమిదోవ వార్డు సభ్యులు గడ్డమీది హారతి కరుణాకర్, బహుజన సంక్షేమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బోల్లపల్లి ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం ఆరోపణలు.. సిర్పూర్(టి) ఎంఈఓ సస్పెండ్



PROCEEDINGS OF THE REGIONAL JOINT DIRECTOR OF SCHOOL EDUCATION (RJD) WARANGAL

**ప్రజావాణి ఆగస్టు 17:**(సిర్పూర్ టి): PMSHRI పథకం నిధుల దుర్వినియోగం, మళ్లింపు ఆరోపణలు.. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై సిర్పూర్(టి) మండల విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ), PMSHRI ZPHS ప్రధానోపాధ్యాయుడు సిఎచ్. సదాశివుడిపై సస్పెన్షన్ వేటు పడింది. వరంగల్ ప్రాంతీయ సంయుక్త పాఠశాల విద్యా సంచాలకుడు పి. మదన్ మోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి సమర్పించిన నివేదికతోపాటు జిల్లా కలెక్టర్, చైర్మన్ జారీ చేసిన నోట్ ఆర్డర్లను అధికారులు పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం సదాశివుడిపై క్రమశిక్షణ చర్యలు అవసరమని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిధుల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలతోపాటు విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) నిబంధనలు--1991 ప్రకారం సదాశివుడిని తక్షణమే అమల్లోకి వచ్చేలా సస్పెండ్ చేశారు. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సస్పెన్షన్ కాలంలో సదాశివుడు ముందస్తు అనుమతి లేకుండా హెడ్క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని అధికారులు ఆదేశించారు. ఈ వ్యవహారంపై క్రమశిక్షణా విచారణ కొనసాగనుండగా.. విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# కేసముద్రంలో భక్తి వెల్లువ.. ముత్యాలమ్మ జాతరకు వైభవ శోభ!

- చరిత్రలో నిలిచేలా బో నాల ఉత్సవాలు.. భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన ప్రజలు.
- ఆలయాల అలంకర ణ.. డప్పు చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాలతో మార్మోగిన కేసముద్రం.
- విజయవంతం చేసి న ప్రతి ఒక్కరికీ చైర్పర్సన్ బానోత్ సునీత--వెంకన్న కృతజ్ఞతలు.







**కేసముద్రం, ఆగస్టు 17, ప్రజావాణి.**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, సంస్కృతుల సమ్మేళనంగా కనులపండువగా జరిగాయి. అమ్మవారి నామస్మరణతో ఆలయాలు మార్మోగగా.. బోనాలతో మహిళల సందడి.. డప్పుల దరువులతో యువత ఉత్సాహం.. పోతురాజుల విన్యాసాలతో పండుగ వాతావరణం నెలకొంది.మున్సిపాలిటీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఉత్సవాలను నిర్వహించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ బానోత్ సునీత--వెంకన్న తెలిపారు.ఆగస్టు 5న కేసముద్రం విలేజ్లో, ఆగస్టు 16న కేసముద్రం స్టేషన్, అమీనాపురం, ధన్నసరి ప్రాంతాల్లో ముత్యాలమ్మ బోనాల పండుగను మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**ఆలయాలకు విద్యుత్ వెలుగుల శోభ.**

బోనాల సందర్భంగా ముత్యాలమ్మ ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ పరిసరాలు పండుగ కళను సంతరించుకోవడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది.

**డప్పుల దరువుతో.. సంస్కృతి సందడితో.**

ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా సాగిన ఈ వేడుకలు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరినీ అలరించాయి.

**సమష్టి కృషికి విజయ ఫలితం.**

బోనాల ఉత్సవాలు ఇంతటి ఘనతను సాధించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు సమష్టిగా పనిచేశారని చైర్పర్సన్ బానోత్ సునీత--వెంకన్న పేర్కొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అల్లం రమ--నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు జాటోత్ సుజాత--హరి నాయక్, ధరావత్ కిషోర్, దూడపాక కృష్ణ, పూరం రాజమణి, పాయిరాల శరత్ యాదవ్, రావుల వినయ్ రెడ్డి, కనుకుల సుభద్ర--రాంబాబు, వేముల భారతి--శ్రీనివాస్ రెడ్డి, మేకల శారద--సురేష్, ఆగే రాము, తరాల వీరేశ్, బానోత్ అరుణ--దేవేందర్, బానోత్ విజయ--బద్రు, వల్లందాస్ ఉమ--రవి తదితరులు అందించిన సహకారాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

**ఇది ఒక్కరి విజయం కాదు.. కేసముద్రం ప్రజల విజయం.**

బోనాల ఉత్సవాల విజయాన్ని ఒక్కరి కృషిగా చూడకుండా.. కేసముద్రం ప్రజల ఐక్యతకు ప్రతీకగా చూడాలని చైర్పర్సన్ అన్నారు. పండుగను విజయవంతం చేయడానికి సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, మున్సిపల్ సిబ్బంది, ఉన్నతాధికారులు, భక్తజనులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతో సంప్రదాయాలను కాపాడుతూ..అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ అందరి సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# బీర్పూరు మండల ప్రజావాణిలో 20 అర్జీల స్వీకరణ



**ప్రజావాణి ప్రతినిధి** బీర్పూరు: బీర్పూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 20 అర్జీలను అధికారులు స్వీకరించారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనిధి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు.ప్రజల నుంచి అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనిధి సూచించారు. మొదటి రోజే 20 ఫిర్యాదులు అందినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, తహసీల్దార్ సవాయి సింగ్, ఎంపీవో మెహబూబ్తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

- నాగదేవతకు ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 17**పెద్దపల్లి: నాగుల పంచమి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయం సమీపంలో ఉన్న నాగదేవత పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగదేవతకు ఆవుపాలు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల సహకారంతో చేపట్టిన అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, బుధగడ్డ సంపత్, పోతని పురుషోత్తం, ముక్కెర రాజేశం, నూనె పరమేశ్వర్, పోగుల మహేష్, గుడికందుల రాజు, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, గోపగాని సారయ్య గౌడ్, నక్క సతీష్, అటిక సమ్మయ్య, గర్రెపల్లి సంపత్, మహేష్ రావు, చంద్రగిరి లక్ష్మీకాంత్, భూతగడ్డ అజయ్, బొంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక ప్రెస్ స్టిక్కర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో వినతి




**రాయికల్; ఆగస్టు 17 (ప్రజావాణి)**రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు,గుర్తులు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాయికల్ యూనిట్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు టియు డబ్ల్యూజే-ఐజేయు అధ్యక్షులు గుర్రాల వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సమాచార,ప్రజాసంబంధాల శాఖ గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ గుర్తును వినియోగించేందుకు అర్హులని తెలిపారు.అలాగే వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపై ప్రెస్ అనే పదాన్ని ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.అయితే రాయికల్ మండల వ్యాప్తంగా అనేక ప్రైవేట్ వాహనాలపై అనుమతులు లేకుండానే ప్రెస్ స్టిక్కర్లు,గుర్తులు ప్రదర్శిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు వివరించారు.ఇటువంటి చర్యల వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొనడంతో పాటు అసలైన పాత్రికేయుల విశ్వసనీయత, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ గుర్తులను వినియోగిస్తున్న వాహనాలపై సంబంధిత శాఖల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.అలాగే పాత్రికేయుల పేరుతో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి, సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్, కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి, తీగుళ్ల గోపి, ఎద్దండి జితేందర్, సభ్యులు సింగిడి శంకరయ్య,శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, సంజీవ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద,మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**మెదక్, జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 17:** పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రూ.3.25 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) భవనాన్ని, చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.అనంతరం కేజీబీవీ విద్యార్థినులతో మంత్రి సమావేశమై పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. బాలికల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం అనేక రకాల మౌలిక వసతులను కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థినులకు ఏవైనా సౌకర్యాల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పేదల పక్షపాతిగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయాల ఉపాధ్యాయుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కేజీబీవీల్లో అవసరమైన వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థినీ విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జిల్లా, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. కేజీబీవీల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే అంశంపై ఏపీసీలు, కోఆర్డినేటర్లు, డీఈఓ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు

- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలి
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,




**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి, ఆగస్టు 17:** ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించి ఆదుకోవాలి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని అదనపు ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# 2026 నిరుద్యోగ యువత భవితకు భరోసా

- MESIC పోర్టల్‌తో ఉద్యోగ అవకాశదాలకు కొత్త వేదిక
- తెలంగాణలో జిల్లా స్థాయిలో సమీకృత ఉపాధి--నైపుణ్య వేదికను ప్రారంభించిన
- మెదక్.జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




**మెదక్, జిల్లా బ్యూరో మన ప్రజావాణిఆగస్టు 17**మెదక్ జిల్లాలో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మెదక్ ఎంప్లాయ్‌మెంట్, స్కిల్స్ ఇండస్ట్రీ కనెక్ట్ (వీజూ×జ) పోర్టల్‌ను ప్రారంభించినట్లు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి పర్యటనలో భాగంగా శాంతా బయోటిక్స్ పరిశ్రమలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రత్యేక చొరవతో, సీనియర్ అధికారులు, పారిశ్రామిక వేత్తలు,విద్యార్థుల సమక్షంలో MESIC పోర్టల్‌ను మంత్రి .ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. వీజూ×జ పోర్టల్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగార్థులు, నైపుణ్య సంస్థలు, స్థానిక పరిశ్రమలను ఒకే ధృవీకరించబడిన డిజిటల్ వేదికపై అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టరేట్‌కు చెందిన జిల్లా ఐటీ బృందం, ఐటీసీ లిమిటెడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన MESIC పోర్టల్ ద్వారా జిల్లా స్థాయిలో సమీకృత ఉపాధి--నైపుణ్య వేదికను అందుబాటులోకి తీసుకొచ్చిన తెలంగాణలోని తొలి జిల్లాలలో మెదక్ ఒకటిగా నిలిచిందన్నారు.జిల్లాలోని ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసం రెండు-ట్రాక్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఈ పోర్టల్‌లో ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ధృవీకరించబడిన విద్యార్థి ప్రొఫైళ్లను ఆయా సంస్థల్లోని ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేయడం ద్వారా సరైన నైపుణ్యానికి సరైన ఉద్యోగం లభించేలా వీజూ×జ దోహదపడు తుందన్నారు. విద్యార్థి రిజిస్ట్రేషన్ ప్రత్యక్ష ప్రసారం కావడానికి ముందే ఆయా విద్యాసంస్థల ద్వారా ధృవీకరణ జరుగుతుందని తెలిపారు. ప్రతి కళాశాల నుంచి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ప్లేస్‌మెంట్ మేనేజర్లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.జిల్లాలోనే ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్రత్యేక చొరవ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సుమారు 100 పరిశ్రమలు ఉన్నప్పటికీ, తమ నైపుణ్యాలకు అనుగుణంగా ఏ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో తెలియక చాలామంది యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మెదక్ జిల్లాలోని పరిశ్రమల్లోనే నైపుణ్యానికి తగిన ఉద్యోగాలు పొందేలా MESIC పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.నిరుద్యోగ యువత తమ విద్య, నైపుణ్యాలకు అనుగుణంగా ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పరిశ్రమలకు పోర్టల్‌లో లాగిన్, పాస్‌వర్డ్ సౌకర్యం కల్పిస్తున్నామని, పరిశ్రమలు తమ ఉద్యోగ ఖాళీలను నమోదు చేయడం ద్వారా స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు అందించవచ్చన్నారు.నైపుణ్యం ఉన్న ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశం చేరువ చేయడం, స్థానిక పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించడం MESIC ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, ఏఎల్‌పి చైర్‌పర్సన్ సుబ్బారావు, ఐటీసీ ప్రతినిధి ఆనంద్, ఈడీఎం సందీప్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారం-6, 7, 8 ద్వారా దరఖాస్తులకు అవకాశం

- బీఎల్‌ఓలతో పాటు ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు సమర్పించవచ్చు.
- ప్రతి ఓటరూ జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలి.
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం--2026లో భాగంగా 109-ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మొత్తం 2,09,128 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 1,01,964 మంది పురుష ఓటర్లు, 1,07,143 మంది మహిళా ఓటర్లు, 21 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రతి ఓటరూ తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. అర్హత కలిగిన పౌరుల పేరు ముసాయిదా జాబితాలో లేకపోయినా, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు ఉన్నా నిర్ణీత గడువులోగా సంబంధిత దావాలు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు.ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, నమోదుపై అభ్యంతరం లేదా పేరు తొలగింపునకు ఫారం-7, ఓటరు వివరాల్లో సవరణలు చేసుకోవడానికి లేదా నివాసం మారిన సందర్భంలో నమోదు మార్పు కోసం ఫారం-8ను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు.ఓటర్లు తమ దావాలు, అభ్యంతరాలను నేరుగా తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారి (బీఎల్‌ఓ)కు సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈసీఐనెట్ యాప్ లేదా ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా కూడా సంబంధిత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు.ఆఫ్‌లైన్‌లో దావాలు, అభ్యంతరాలను ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. దావాలు, అభ్యంతరాల సమర్పణకు సెప్టెంబర్ 16వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఓటర్ల వివరాలు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.109-ములుగు నియోజకవర్గ ప్రజలందరూ ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి తమ పేరు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, అవసరమైన సందర్భంలో సెప్టెంబర్ 16వ తేదీలోగా ఫారం-6, ఫారం-7 లేదా ఫారం-8 ద్వారా దావాలు, అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు కోరారు.

# ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

- గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి దరఖా స్తుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి.
- అత్యవసర సమస్యలపై త క్షణమే స్పందించాలి.
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి.
- ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలి.
- మారుమూల గ్రామా లు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి.
- అధికారులు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి)**ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని,మండల ప్రజావాణి కి వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం తెలియజేయాలని, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని, ప్రజలను సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కాలయాపన చేయకూడదని,ఒంటరి మహిళలు, వితంతువుల, వికలాంగుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలని, స్థానిక అధికారులు మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని,అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని,ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాలు, హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే గ్రీవెన్స్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజల నుంచి దరఖాస్తులను క్రమపద్ధతిలో స్వీకరించాలని, స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి వాటిపై సమాధానం తెప్పించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు.గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ముందుగానే తెలియజేయడంతో పాటు, నిర్ణీత సమయంలో దరఖాస్తు పరిష్కారమైందా లేదా, పరిష్కారం కాకపోతే కారణం ఏమిటనే విషయాన్ని సంబంధిత వ్యక్తికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.అత్యవసర సమస్యల విషయంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు అవసరమైన సమయాన్ని అంచనా వేసి, కనీసం వారం రోజుల్లో దరఖాస్తుదారులకు పురోగతిపై సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.మండలాల వారీగా గ్రీవెన్స్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య తగ్గడంతో పాటు స్థానికంగానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు విధులను బాధ్యతగా, చిత్తశుద్ధితో నిర్వహించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా పరిశీలించాలని సూచించారు.ఒంటరి మహిళలు, వితంతువులకు, సంబంధించిన పింఛన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హుల పింఛన్లకు ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేదనే పరిస్థితి తలెత్తకుండా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలు, అంతర్గత వాడలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. పస్రా, గోవిందరావుపేట, చల్వాయి తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ఎస్టీ తండాలు, గూడేల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత, సీసీ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మాలల మహా ధర్నా విజయవంతం చేయాలి

- హలో మాల ఛలో దుబ్బాక
- రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్.



**రాయపోల్ ఆగస్టు 16( ప్రజావాణి)** మాలల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ 'హలో మాల ఛలో దుబ్బాక' మాలల మహా ధర్నా విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో ఛైర్మెన్ ర్యాకం శ్రీరాములు, మాల కో ఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు పి. శంకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో హలో మాల ఛలో దుబ్బాక మహా ధర్నా కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించకుండా ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం జరుగుతోందని, దీనిని వెంటనే సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు."హలో మాల.. ఛలో దుబ్బాక" నినాదంతో నిర్వహించనున్న ఈ మాలల మహా ధర్నాకు దుబ్బాక నియోజకవర్గ మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాకలో తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద ఈ నెల 23 వ తేదీ ఆదివారం 10:00 గంటలకు మహా ధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్ట రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, నాయకులు కాల్వ లింగం, సొక్కం స్వామి, లింగం, బాలకృష్ణ, భానుప్రసాద్, చాణక్య,అనసూయ, యశోద, ఆస బక్కులు, బావాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి BRS మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న
- మాజీ ఎంపీపీ బాలు నాయక్
- మాజీ జడ్పీటీసీ
- మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొత్త మల్రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రటరీ కుర్ర శ్రీను నాయక్




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 17**అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు మంగళం పాడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట BRS నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం అర్హులైన పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం నిరంతరం అందించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో రాగ్య నాయక్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమం లో అడవిదేవులపల్లి ఎతీం గ్రామ అధ్యక్షులు మండల నాయకులు పాల్గొన్నారు

## వందే భారత్ అవార్డు అందుకున్న మునగాల కళా వెంకట రత్నం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆనందలహరి సంస్థ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి పైడి జయరాజు ఫ్రీ వ్యూ థియేటర్ హైదరాబాదులో వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డును ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతుల మీదగా వందే భారత్ అవార్డు అందుకున్న మునగాల కళా వెంకట రత్నం కళా రంగంలో ఎంచుకున్న మార్గంలో ఎంచుకున్న వృత్తిలో ఉత్తమ సేవల అందిస్తూ దేశ సమగ్రతను జాతీయ సమైక్యతను కాంక్షిస్తున్నందున జాతీయ సమైక్యత అవార్డుతో పాటు ప్రశంస పత్రమును అవార్డు గ్రహీత ప్రముఖ జానపద కళ సీనియర్ కళాకారులు పిట్టలదొర తెలంగాణ సాంస్కృతిక సారథి మునగాల వెంకటరత్నమ్మకు ప్రధాని చేయడం జరిగినది ఖమ్మం జిల్లాలో సుమారు 30 సంవత్సరాలగా సమాచార పౌర సంబంధాల శాఖలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సార నిషేధం పర్యావరణం ఎయిడ్స్ కుటుంబ నియంత్రణ అక్షరాస్యత అంటరానితనం బాల్య వివాహములు సామాజిక రుగ్మతలపై జానపద కళాకారుడుగా హరితహారం జన్మభూమి ఇందిరమ్మ సంబరాలు కుటుంబ నియంత్రణ స్తంభాద్రి సంబరాలు ఇందిరా మహిళా శక్తి వివిధ రకాల సామాజిక రుగ్మతలపై ప్రజలలో నిరంతర చైతన్యం అవగాహన కల్పించారు మారుమూల పల్లెల్లో కు సైతం కాలిబాట ద్వారా వెళ్లి గిరిజన ప్రజలలో కోయగూడాలలో పచ్చదనం పరిశుభ్రత పారిశుద్ధ్యం మూఢనమ్మకాలపై విస్తృతంగా తన కళా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేత జిల్లా స్థాయి జాతీయస్థాయి మండల స్థాయి రాష్ట్రస్థాయిలో సైతం కూడా అవార్డులను కైవసం చేసుకున్నారు తనతోపాటు మరో పదిమంది కళాకారులతో కళా బృతి కల్పించడం లో మునగాల వెంకటరత్నం ఎప్పుడు ముందుండేవారు గత ముఖ్యమంత్రులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేత ప్రశాంస పత్రాలు అవార్డులు అందుకోవడం జరిగిందని పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ద్వారా ప్రశంసలు పొందడం జరిగింది.తన యొక్క కళా రంగం విశ్వరూపమే ఏ అవార్డుకు కారణం భవిష్యత్తులో మరెన్నో అవార్డులు రివార్డులు పొందాలని కళా రంగంలో రాణించాలని కోరుకుందాం మునగాల వెంకటరత్నం అవార్డు రావడం పట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి మహమ్మద్ గౌస్ గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు వందనం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం చిన్న శంకర్ వారితోపాటు గ్రామంలోని గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు ఏడుకొండలు తదితరులు అభినందించడం జరిగింది. వారితోపాటు సీనియర్ కళాకారులు కన్నెబోయిన అంజయ్య మిమిక్రీ సుధాకర్ పమ్మి రవి పాగి వెంకన్న బీరెల్లి రమణ నందు గురవయ్య జాను మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు ఈ అవార్డు రావడం పట్ల జిల్లాకి గర్వకారణం అని అభినందించడం జరిగినది ఖమ్మం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జానపద సంఘ కళాకారులు నిరుద్యోగ కళాకారుల సంఘం కళాకారులు యువజన సంఘాలు కళాకారులు వారు మునగాల వెంకటరత్నమును అభినందించారు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయత జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహ రావు వంశీ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు ప్రముఖ సినీనటులు జెన్ని పోలా ప్రగడ జనార్దన్ రావు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కపు వెంకటరమణ వందే భారత్ మూవీ డైరెక్టర్ దర్శకనిర్మాత కళా రత్న మల్ల రమేష్ ఆధ్వర్యంలో ప్రముఖుల చేత అవార్డును అందుకోవటం జరిగింది.
ఖమ్మం జిల్లాకు గర్వకారణం వందనం గ్రామం నుంచి వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు పొందటం మా గ్రామ ప్రజలకు ఎంతో సంతోషం అంటూ వందనం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు మునగాల వెంకటరత్నం ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.

## భువనగిరి జిల్లా కేంద్రంలో పిఏసి సమావేశం...

- హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నటరాజన్ మీనాక్షి.
- పాల్గొన్న మంత్రులు ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలు.





**ఆగస్టు 17 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని న్యూ వివేర హోటల్‌లో యాదాద్రి భువనగిరి, నల్లగొండ , సూర్యాపేట జిల్లాల కాంగ్రెస్ పార్టీ పిఏసి-రాజకీయ వ్యవ హారాల కమిటీ) సమావేశాన్ని నిర్వ హించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ హాజ రయ్యారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో పార్టీ సంస్థాగత బలో పేతం , రాజకీయ పరి స్థితులు , ప్రజా సమస్యలు , ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రోడ్లు-భవనాలు , సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ , బీసీ సంక్షేమ శాఖ , ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , ప్రభుత్వ విప్ లు , శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మందుల షామెల్ , వేముల వీరేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు , ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సమావేశంలో నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ నాయకులతో సర్ ఫేజ్-2 సన్నాహక సమావేశం...

- హజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇ ంచార్జ నటరాజన్ మీనాక్షి.
- పాల్గొన్న మంత్రులు విప్ లు , శాసనసభ్యులు.

**ఆగస్టు 17 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డులో గల న్యూ వివేర కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలతో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ఫేజ్-2 సన్నాహక సమావేశం నిర్వ హించారు. సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నటరాజన్ మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో సర్ ఫేజ్-2 ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలకు దిశా




నిర్దేశం చేశారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో సమర్థ వంతంగా నిర్వహించేందు కు తీసుకోవాల్సిన చర్యలు , పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి , ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , వేముల వీరేశం , ఉత్తమ్ పద్మావతి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , బాలు నాయక్ , బత్తుల లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సర్ ఫేజ్-2లో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ జాబితాలో ఉండేలా , ఎలాంటి అర్హత కలిగిన ఓటరు నష్టపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పని చేయాలని సమావేశంలో సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 17. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ అదేవిధంగా, స్థానిక మహబూబాబాద్ మాజీ శాసనసభ్యుడు బానోత్ శంకర్ నాయక్ ఆదేశం మేరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాన్ని హైకోర్టు సాకు తోటి కారణం చూపిస్తూ.. కల్యాణ లక్ష్మి పథకాన్ని నిలిపివేసే కుట్ర జరుగుతున్న నేపథ్యంలో, సోమవారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. తధానంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల మాజీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు

- ప్రజల్లో ఉన్న నాయకుడిపై నిరాధా ర ఆరోపణలు చేస్తే సహించేది లేదు: తుంగతుర్తి రవి




**మేడిపల్లి ఆగస్టు 17( మన ప్రజావాణి)**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ పై మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలను పీర్జాదిగూడలోని బండి కన్వెన్షన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జలెందర్ రెడ్డి,పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేష్,మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు,దర్గా దయాకర్ రెడ్డి,వంగేటి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ ఒకసారి ఉప సర్పంచ్‌గా,ఒకసారి సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మూడు పర్యాయాలు ఎన్నికల్లో ఓడిపోయినా, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకుడు వజ్రేష్ యాదవ్ అని తెలిపారు.ఎన్నికల సమయంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి గెలిచిన వారు తమ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులేనని,ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుల గురించి పూర్తి సమాచారం తెలుసుకో కుండా బయట నుంచి వచ్చి ఆరోపణలు చేయడం సరికాదని విమర్శించారు. ఐపీఎస్ అధికారిగా పనిచేసిన వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా భూకబ్జాల ఆరోపణలు చేయడం సిగ్గుచేటని,ఆరోపణలు నిజమైతే ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు.ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పోరాడే నాయకుడి గురించి తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం కాదు.ముందుగా వాస్తవాలు తెలుసుకోవాలి. ఆధారాలు ఉంటే చూపించాలి,లేకపోతే నిరాధార ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి అని తుంగతుర్తి రవి అన్నారు.రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం సరికాదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ రెడ్డి,ముదిగొండ రమేష్,బలరాం,యాసారం నాగేష్,మోహన్ కుమార్,సుదర్శన్ రెడ్డి,మహ్మద్ మజర్,బర్ల నాగరాజు,మణిరం నాయక్, జయందర్,రాజ రాజు,మహేష్ గౌడ్,సోమయ్య,శ్రీను నాయక్, సాయిరాం గౌడ్,బొల్గురి నాగరాజు,శరత్ గౌడ్,కపిల్,దుర్గ, తండా పరమేశ్వరి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజావాణి

- మండల నోడల్ అధికారి (MPDO) హందాని



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజక వర్గం ఆగస్టు 17**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకం గా చేపట్టిన "ప్రజావాణి" కార్యక్రమం లో బాగంగా ఈరోజు మండల స్థాయి లో మండల నోడల్ అధికారి (MPDO) హందాని ఆధ్వర్యంలో అన్ని శాఖల మండల అధికారులతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.00 నుండి నిర్వహించి ఇట్టి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత మండల అధికారులకు పంపి తక్షణమే తగు చర్యలకై కోరడం జరిగింది అట్లాగే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10.00 గం??ల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడునని గ్రామ స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల ద్వారా పరిష్కరించకొనగలరని అడవిదేవులపల్లి మండల పరిధిలోని గ్రామ ప్రజలకు మరోకసారి తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తహాశీల్దార్ రాగ్యా నాయక్,ఫీూా వీణ.మోసీన్ బిన్ అహ్మద్ ఇతర మండల స్థాయి అధికారులు మరియు బి.వెంకట్ రెడ్డి పర్యవేక్షకులు ,శంకర్ జూ.స,జూ ఉమ మహేశ్వర రావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ శివాలయంలో శ్రావణమాస మొదటి సోమవారం ప్రత్యేక పూజలు

- ఆలయ అర్చకులు శ్రీ సదా నిరం జన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో
- ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్



**ఎల్కతుర్తి, ఆగస్టు 17 ప్రజావాణి న్యూస్:-**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ శివాలయంలో శ్రావణమాసం తొలి సోమవారం,నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది.అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే సోమవారం అత్యంత విశిష్టమైనదని, అందులోనూ నాగుల పంచమి పర్వదినం రావడం మరింత విశేషమని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ప్రతిష్ఠించిన జంట నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించడంతోపాటు,శ్రీ పశుపతినాథస్వామివారికి రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు వివరించారు.పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు నాగేంద్ర స్వామికి పంచామృతంతో అభిషేకం చేసి పూజలు చేయడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకోవడం, అభిషేకాలు నిర్వహించడం, నాగేంద్ర స్వామికి పూజలు చేయడం ద్వారా శుభఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తూ పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదా లను పంపిణీ చేశారు. భక్తులు క్రమపద్ధతిలో స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణలు, భక్తుల పూజలతో ఆధ్యాత్మి క వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజిభావన ఋషి,రామారావు, రాజేశ్వర్ రావు, రమేష్, అనంతరములు, చంద్రమౌళి,ఆంధ్రప్రభ రిపోర్టర్ ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్,గ్రామ పెద్దలు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంతో భక్తులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు

# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

- పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయద్దు
- లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దు
- ఏఐఎస్ఎఫ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్





**ప్రజావాణి,రాజన్న సిరిసిల్ల జిల్లా** కాంగ్రెస్ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం అదొద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ హెచ్చరించారు. సోమవారం ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో అగ్రహారం పాలిటెక్నిక్ కాలేజ్ లోపల నుండి కాలేజ్ గేటు వద్ద వరకు 300 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. జీవో నెంబర్ 97 కు వ్యతిరేకంగా మానవహారం నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ కి అప్పగించవద్దని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో ఐటీఐ, ఏటిసిలతో కలిసి డిప్లొమా కోర్సులను అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దని డిమాండ్ చేశారు.స్కిల్ యూనివర్సిటీ పేరిట కొత్త పాలసీ తీసుకువచ్చి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే కుట్ర సరికాదని, దీని ద్వారా పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ పూర్తిగా అధ్యాపకుల నియామకాల నుంచి మొదలుకొని అడ్మిషన్ల వరకు కూడా మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల్లోకి వెళుతుందని, పాలిటెక్నిక్ కాలేజీలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించి, ఉద్యోగులను శక్తిశాఖలో విలీనం చేస్తే ఇంజినీరింగ్ కాలేజీలు, ఎంబీఏ, ఎంసీఏ, బీబీఏ, బీసీఏ లాంటి కోర్సులకు అనుమతులెలా ఇస్తారని ప్రశ్నించారు. అదే విధంగా లాటరల్ ఎంట్రీ విధానంతో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్ లో 2వ సంవత్సరంలోకి అవకాశం ఉండేదని, దీనితో పాలిటెక్నిక్ 3 సంవత్సరాలు, ఇంజనీరింగ్ 3 సంవత్సరాలు మొత్తం 6 సంవత్సరాలలో ఇంజినీరింగ్ పూర్తి అయ్యేదని, కానీ లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేస్తే 7 సంవత్సరాల్లో ఇంజనీరింగ్ చదవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానికి సమాంతరంగా పీపీపీ విధానాన్ని తీసుకురావడం ఎందుకని? ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో తక్కువ ఫీజుతో విద్యను అందిస్తున్నప్పుడు వాటికి అవసరమైన నిధులు, ల్యాబ్‌లు, సిబ్బంది కల్పించకుండా కొత్తగా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వాయం (పీపీపీ) వ్యవస్థను ఎందుకు ప్రోత్సహిస్తున్నారనీ, స్కిల్ యూనివర్సిటీ కౌన్సిల్ లో ఏడుగురు కూడా పారిశ్రామిక వేత్తలు ఉన్నారని, ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉందని, వేలాది మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ లో జాయిన్ అవుతే నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి, అధ్యాపకుల భర్తీ, ల్యాబ్ ల ఆధునీకరణ, వర్క్ షాప్ ల నిర్వహణ, హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 తీసుకొని అందులోని విషయాలు విద్యార్థులకు బహిర్గతం చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, జీవో నెంబర్ 97 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దని, పాలిటెక్నిక్ కాలేజీలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించి, ఉద్యోగులను శక్తిశాఖలో విలీనం చేయవద్దని, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయద్దని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురి తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెకుల శ్రీహరిక జిల్లా నాయకులు భూక్య సందీప్ పూర్ణచంద్ ప్రణయ్ కుమార్ శివ తేజ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రత్యేకతతో రాజన్నకు కోడె మొక్కులు: గోవుల రక్షణకు వి హెచ్ పి విజ్ఞప్తి...!

- వేములవాడ పవిత్రత కాపాడండి: అక్రమ పశువధపై కఠిన చర్యలు కోరిన విశ్వహిందూ పరిషత్ గడప కిషోర్.
- వేములవాడలో అక్రమ పశువధ, అనుమతులు లేని బిర్యానీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి:




**//వేములవాడ// ఆగస్టు - 17 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గోవధశాలలు, అక్రమ పశువధ మరియు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు డిమాండ్ చేశారు.ఆదివారం ఎంపీడీఓ వేములవాడ అర్బన్ మండల అధికారులకు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కోడె మొక్కులు చెల్లించే ప్రత్యేక సంప్రదాయం ఉందని తెలిపారు. ఈ కారణంగా భక్తులు గోవులు, కోడెలను పవిత్రంగా భావిస్తారని అన్నారు. పశు వైద్యాధికారి ధృవపత్రాలు, సంబంధిత అనుమతులు లేకుండా పట్టణంలో పశువధ జరుగు తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా అనుమతు లు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లు, ఇతర మాంస విక్రయ కేంద్రాలపై కూడా అధికారులు తనిఖీలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉల్లంఘనలు ఉన్నట్లయితే వెంటనే లైసెన్సులు రద్దు చేయాలని కోరారు.పట్టణ ప్రజలు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించాలని గడప కిషోర్ రావు కోరారు.

# కళ్యాణ లక్ష్మి కొనసాగించాలని బిఆర్ఎస్ ధర్నా



**ప్రజావాణి,ఇనుగుర్తి:**కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ మేరకు డిప్యూటీ తహసిల్దార్ తరంగిణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరానికి ప్రతీకని దీనిని హైకోర్టు తీర్పును సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సంబంధిత పథకానికి మరో తులం బంగారం జతచేసి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు హామీని అమలు చేయకపోగా ఏకంగా పథకాన్ని రద్దు చేయడానికి పావులు కదుపుతుండడం దారుణమన్నారు.పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు విజయ్ యాదవ్ మహేందర్ రెడ్డి గండు నాగన్న గౌడ్ వేముల శ్రీనివాస్,చెడుపాక యాకూబ్, రాయలి ఉప్పలయ్య,వడపల్లి సందీప్ గౌడ్,పప్పుల వెంకన్న,బైరు వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

- సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయాలి:
- జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి, ఆగస్టు 17:**34-మెదక్, 37-నర్సాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=)-2026 ప్రక్రియలో భాగంగా, 01-10-2026 తేదీని ప్రామాణికంగా తీసుకుని రూపొందించిన సమీకృత ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, సర్వీస్ ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ప్రకటించారు.నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలతో పాటు ఓటర్ల నమోదు అధికారి, సహాయ ఓటర్ల నమోదు అధికారుల కార్యాలయాల నోటీసు బోర్డులపై ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.మెదక్ నియోజకవర్గం:ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం 2,01,705 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 96,184, మహిళలు 1,05,518, థర్డ్ జెండర్లు 3 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో 5 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉండగా, వారిలో 4 మంది పురుషులు, ఒకరు మహిళ ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 81 మంది ఉండగా, వారిలో 80 మంది పురుషులు, ఒకరు మహిళ ఉన్నారు.

నర్సాపూర్ నియోజకవర్గం:

మొత్తం 2,08,499 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,01,376, మహిళలు 1,07,118, థర్డ్ జెండర్లు 5 మంది ఉన్నారు. ఎన్ఆర్ఐ ఓటరు ఒకరు ఉన్నారు. సర్వీస్ ఓటర్లు మొత్తం 38 మంది ఉన్నారు.

ఓటర్లు తప్పనిసరిగా వివరాలు పరిశీలించాలి

ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రతి ఓటరు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ సూచించారు.

ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం, నమోదైన పేరుపై అభ్యంతరం ఉండటం, ఓటరు వివరాల్లో తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే 2026 సెప్టెంబర్ 16లోగా సంబంధిత ఫారాల ద్వారా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయాలని తెలిపారు.

ఫారం-6: అర్హత కలిగిన కొత్త ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవడానికి ఫారం-7: ఓటర్ల జాబితాలోని పేరు.నమోదుపై అభ్యంతరం తెలియజేయడానికి.ఫారం-8: ఓటరు వివరాల్లో సవరణలు, మార్పులు చేసుకోవడానికి

క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల నమోదు అధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం లేదా నిర్దేశిత కేంద్రాల్లో సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

18 ఏళ్లు నిండిన యువతతో పాటు ఓటరుగా నమోదు కావడానికి అర్హత ఉన్న ప్రతి పౌరుడు తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రోటరీ క్లబ్ అధ్యక్షుడు వన్నెల్ దేవి రాముకు ఘనంగా సన్మానం

- శాలువా, పూలమాలలతో సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్



**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 17(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన వన్నెల్ దేవి రామును అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు రాముకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేర్ ఒడ్డెన్న, చిన్నరెడ్డి, లింగం, నరేష్, వజ్రా ఒడ్డన్న, నికేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన వన్నెల్ దేవి రాము మాట్లాడుతూ, తనను ఘనంగా సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్‌తో పాటు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ రోటరీ క్లబ్‌ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని రాము పేర్కొన్నారు.

# రాయికల్ చుట్టూ అధ్వాన్నంగా మారిన రహదారులు




**రాయికల్; ఆగస్టు17(ప్రజావాణి) :**రాయికల్ మండల కేంద్రం చుట్టూ ఉన్న ప్రధాన రహదారులు, బ్రిడ్జీలు అత్యంత అధ్వాన్నంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరమ్మతుల కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి నోడల్ అధికారి బింగి చిరంజీవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ మండల కేంద్రం మూడు మండలాలకు కూడలిగా ఉందని, ప్రతిరోజు వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఈ రహదారులపై ప్రయాణిస్తున్నారని తెలిపారు.రాయికల్ పట్టణం మీదుగా అంతర్-జిల్లాలకు రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని, రహదారులు గుంతలతో నిండి ప్రమాదకరంగా మారాయని, అదే విధంగా బ్రిడ్జీల పనులు సగంలోనే ఆగిపోయాయని,వాగులు పొంగితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని,దీనివల్ల అంబులెన్సులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కోరుట్ల, మెట్పల్లి,మేడిపల్లి మూడు మండలాలను కలిపే కీలకమైన బ్రిడ్జీ రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల్లో చుట్టి వెళ్లాల్సి వస్తోందని,అంతర్-జిల్లా రాకపోకలకు ఇది ప్రధాన మార్గం. కానీ రహదారి పూర్తిగా దెబ్బతిందని,పాఠశాల,కళాశాల బస్సులు నడవడానికి కూడా కష్టంగా ఉందని "రోడ్లు బాగులేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా వెళ్తున్నారని,అత్యవసర సమయంలో అంబులెన్సులు రావడం లేదని,వ్యాపారులు సరుకులు తీసుకురాలేకపోతున్నారని, ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.రాయికల్-మైతాపూర్ వద్ద నిలిచిపోయిన బ్రిడ్జి పనులను వెంటనే పునఃప్రారంభించాలని,ఇటిక్యాల రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, జాతీయ రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఐహెచ్ఆర్ పి సి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో అందించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలి

- హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ నాయకులు వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ 3వార్డ్ మెంబర్ బండారి ప్రశాంత్





**జమ్మికుంట ఆగస్టు 17 (ప్రజావాణి)**కేసీఆర్ ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే విధంగా అమలు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూహుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్.రెడ్డి ఆదేశాల మేరకుబీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ కల్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారుప్రస్తుత ప్రభుత్వం కూడా పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలనిఅర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారుపథకం అమలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిపల్లిలో రూ.2.50 లక్షలతో ఉచిత వాటర్ ప్లాంట్

- ఎన్నికల హామీ మేరకు సొంత నిధులతో నిర్మాణం ప్రారంభించిన
- కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్








**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 17** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి రెండో వార్డులో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో సుమారు రూ.2.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఉచిత నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం ప్రారంభించారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సొంత నిధులతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావించానని చెప్పారు. అందులో భాగంగానే సొంత నిధులతో వాటర్ ప్లాంట్‌ను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగిస్తానని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తమ వార్డుకు ఉచిత వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకురావడంపై కోమటిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్ ఆధ్వర్యంలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సొంత నిధులతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, కౌన్సిలర్లు మద్దెల మాధవి, రమేష్, చరిత, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, కల్వకుంట సర్పంచ్ అందెకొండ రెడ్డి, రాజు యాదవ్, పాతూరు సిద్ధరాములు, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, శ్యామ్ రెడ్డి, హైమద్, మావురం రాజు, విద్యాకర్ తదితరులతో పాటు కోమటిపల్లి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు



**చెన్నారావుపేట** మండల పరిధిలోని అక్కల్‌చేడతో పాటు పలు గ్రామాల్లో సోమవారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా సాగాయి. ఉదయమే సాంప్రదాయ వస్త్రధారణతో ఆడపడుచులు నెత్తిన బోనాలు ఎత్తుకుని, శివసత్తుల సిగాలు, డప్పు చప్పుళ్ల హోరు మధ్య ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరంతా పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలను ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని వేడుకున్నారు. వేడుకలతో గ్రామంలో పండుగ శోభ ఉట్టిపడింది.

# ఎస్సై తో ఎమ్మార్పీఎస్ మర్యాదపూర్వక భేటీ

**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై గంగారపు కరుణాకర్ ను ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు తూల్ల వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.శుభాకాంక్షలు తెలిపారు.నూతన ఎస్సై ఆధ్వర్యంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉంటూ,మండలం నేర రహితంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు దండెంపల్లి సైదులు, హెచ్ అశోక్,మంద రమేష్,మంద రవి,ఇసంపెల్లి వెంకన్న, శివార్ల నగేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్సీ విప్ బల్మూర్ వెంకట్ రూ 2.50 లక్షల Loc మంజూరు




**ప్రజావాణి ఆగస్టు 17** కమలాపూర్ మండలం మన దునియా భీంపల్లి విలేఖరి బచ్చల శ్రీకాంత్ గారి మామ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన భాష బోయిన కుమారస్వామి గారు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో నిమ్స్ (NIMS) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు నిరుపేద కుటుంబానికి వైద్య చికిత్స భారంగా మారడంతో ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ శ్రీ బల్మూరి వెంకట్ గారిని కలవడం జరిగింది స్పందించిన బల్మూర్ వెంకట్ గారు తక్షణమే చొరవ తీసుకొని 2.50.000 రెండున్నర లక్షలు ఎల్ఓసి (LOC) మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యుల కు అందజేశారు ఆపద సమయంలో కొండంత అండగా నిలిచిన బల్మూర్ వెంకట్ అన్నగారికి 10త కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక వందనాలు తెలియజేశారు

## రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాస్.



**రాయపోల్ ఆగస్టు 17(ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, ఆర్టీసీకి సంబంధించి ఒకటి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించి రెండు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నాలుగు మొత్తం 8 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణమోహన్, ఏవో నరేష్, విద్యుత్ ఏఈఈ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈఈ విద్యాసాగర్, మిషన్ భగీరథ ఏఈఈ అభినయ్, ఆర్ అండ్ బి ఏఈఈ రాజేశ్వరి, ఇరిగేషన్ ఏఈఈ జ్యోతిర్మయి, వైద్యాధికారి డా. మహారాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి గీతాంజలి, ఏపీఎం యాదగిరి, వెటర్నరీ డాక్టర్ సయ్యద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జహంగీర్, ఏపీవో జనార్ధన్, సిఆర్పి యాదగిరి, జిపిఓ కరుణాకర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 17 (ప్రజావాణి న్యూస్)** నియోజకవర్గంలోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నాగుల పంచమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి సోమవారం గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం చేసేవాళ్ళం అని కొన్ని అనివార్య కారణలవల్ల మూడు సోమవారాలుగా చేయలేక పోయామని వచ్చే సోమవారం నుండి యధావిధిగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. వచ్చే సోమవారం అన్నదాన ప్రభువు అంతటి రాజుగౌడ్ సహకారంతో అన్నప్రసాద వితరణ ఉంటుంది అని తెలిపారు. కార్యక్రమంలో అంతటి రాజు గౌడ్, లొంగరి యాదగిరి, వైఎస్సార్ మాదగోని జంగన్న గౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు

## నాగుల పంచమి సందర్భంగా భక్తి శ్రద్ధతో నాగులమ్మ గుడిలో మహిళలుపూజలునిర్వహించారు



**రాయపోల్ ఆగస్టు 17(ప్రజావాణి)** శ్రావణ శుద్ధ పంచమి సందర్భంగా నాగుల పంచమి పర్వదినాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు, భక్తులు నాగదేవత పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పుట్టలకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి నాగదేవతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు. కొత్తగా పెళ్లైన దంపతులు సైతం నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామాల్లో పుట్టల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.హిందూ సంప్రదాయంలో శ్రావణ శుద్ధ పంచమికి నాగ పంచమిగా ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ ఏడాది ఆగస్టు 17న నాగ పంచమి జరుపుకుంటున్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలపై కాంగ్రెస్ సర్కార్ కుట్ర

- మేడిపల్లి ఎమ్మార్వో కార్యాల యం ముందు బోడుప్పల్,పీర్జాదిగూడ బి ఆర్ ఎస్ నేతల నిరసన
- రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని మంద సంజీవరెడ్డి డిమాండ్





**మేడిపల్లి ఆగస్టు 17( మన ప్రజావాణి)**తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ప్రభుత్వ పెళ్లి కానుకదా కెసిఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఆపేసే కుట్ర జరుగుతుందని ఆ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు బోడుప్పల్,పీర్జాదిగూడ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పీర్జాదిగూడ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు,నాయకులు,మహిళలు పాల్గొని కాంగ్రెస్ సర్కార్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ పేద ఇంటి ఆడబిడ్డకు ఒక అన్నగా ఒక మేనమామగా ప్రభుత్వ కానుకగా 1లక్ష 16 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కెసిఆర్ నాయకత్వంలో విజయవంతంగా అమలు చేశామని,నేడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తాను ఎన్నికల్లో1 లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని స్పష్టమైన హామీ ఇచ్చి నేడు కళ్యాణ లక్ష్మి పథకం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని పాండిపడ్డారు.ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తూ ప్రభుత్వం తరఫున ఎలాంటి వాదనలు వినిపించకుండా తాత్సారం చేస్తూ కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలను,ప్రజలను, మోసం చేస్తుందని, ఇదిలాగే కొనసాగితే త్వరలోనే రేవంత్ రెడ్డి సర్కార్కు ప్రజలు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తక్షణమే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని,తమ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలు అమలు చేసి తీరాలని మంద సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,కొడె పోచయ్య, నాయకులు కొత్త రవి గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్,కొత్త చక్రపాణి గౌడ్,బోమ్మక్ విశ్వనాథ్,రఘుపతి రెడ్డి,రాసాల బాలమల్లేష్ యాదవ్,రాజిరెడ్డి,బొడగళ్ళ సదానంద్, నర్సింగ్, సోమన్నగౌడ్, దేవరాజు,బోడుప్పల్,పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు,బి ఆర్ ఎస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వర్ సమస్యతో రైతులకు యూరియా కష్టాలు

- యాప్ లో యూరియా బుకింగ్ - క్షేత్రంలో స్టాక్ లేదు - రైతుల ఆగ్రహం





**చిన్నశంకరంపేట,ఆగస్టు17, మనప్రజావాణి:** సోమవారం ఉదయం 10.00 గంటలకు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ లో యూరియా వస్తుందని అధికారులు ఆన్లైన్ లో నమోదు చేశారు. అదే సమయానికి ఫర్టిలైజర్ ఫర్ సేల్ యాప్ లో కూడా స్టాక్ ఉన్నట్టు చూపించింది. కానీ సర్వర్ ప్రాబ్లం కారణంగా రైతులు సకాలంలో యూరియాను బుక్ చేసుకోలేకపోయారు. కాసేపటికే శంకరంపేట రైతు ఆగ్రోస్ లో యూరియా స్టాక్ అయిపోయినట్టు యాప్ లో చూపించింది.ఇదే పరిస్థితి జంగార్రై, గవలపల్లిలోని రామలింగేశ్వర ఫర్టిలైజర్స్ లోనూ నెలకొంది. ఈ రెండు షాపుల్లోనూ యూరియా స్టాక్ 1 నిమిషంలోపే అయిపోయినట్టు చూపించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శాలిపేట రైతు గోడు:శాలిపేట్ గ్రామానికి చెందిన రైతు మాలే నరేష్ రాత్రి 11:16 గంటలకు ఫర్టిలైజర్ ఫర్ సేల్ యాప్ లో యూరియా బుక్ చేశారు. కానీ ఉదయం రామలింగేశ్వర ఫర్టిలైజర్స్ యజమానిని అడగగా "ఇది యాప్ తప్పు" అని సమాధానం ఇచ్చారు.దీంతో ఆగ్రహించిన రైతు "స్టాక్ లేనప్పుడు యాప్ లో ఎందుకు పెడుతున్నారు. ఇలా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు కదా" అని ప్రశ్నించారు.

రైతుల డిమాండ్:యూరియా యాప్ లో అన్ని ఫర్టిలైజర్ షాపుల పేర్లు సరిగా చూపించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రతి రైతుకు యూరియా అందేలా చేయాలని అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులను సంప్రదిస్తే కూడా అది యాప్ ప్రాబ్లం సర్వర్ ప్రాబ్లం మాకు కూడా తెలియదు అనే నిర్లక్ష్య సమాధానంతో రైతులు మేము ఇంకెవరికి చెప్పుకోవాలి అనే ఆవేదనకు గురవుతున్నారు. ఈ సమస్యలు ఇలాగే పునరావృతం అవుతే ఎక్కడికక్కడ ధర్నాలు చేసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని డిమాండ్ చేస్తున్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తే తెలంగాణ అగ్నిగుండమే!

- పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ అందించిన భరోసాను దూరం చేసే ప్రయత్నం
- రైతులకు యూరియా ఇవ్వడంలోనూ విఫలం..
- యాప్‌ల పేరుతో అన్నదాతలపై ఆంక్షలా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు
- మాజీ డిప్యూటీ స్పీకర్.పద్మాదేవేందర్‌రెడ్డి






**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 17:** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. పేద.కుటుంబాలకు కొండంత భరోసాగా నిలిచిన ఈ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు.సోమవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ ఎత్తున రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సరైన అవగాహన లేకుండా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయిస్తే.. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా తడిబట్ట వేసుకున్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదల సంక్షేమానికి ఉపయోగపడుతున్న పథకాల విషయంలో ప్రభుత్వం వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**యాప్‌ల పేరుతో రైతులకు ఇబ్బందులు**

కేవలం సంక్షేమ పథకాల విషయంలోనే కాకుండా రైతుల సమస్యల పరిష్కారంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పద్మాదేవేందర్ రెడ్డి ఆరోపించారు. యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం మానుకుని, వారికి అవసరమైన యూరియాను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు.

**రద్దు చేస్తే ఉద్యమం ఉధృతం**

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని.. ఆడబిడ్డల తల్లిదండ్రులకు సామాజిక భరోసా కూడా అని పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఈ పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆమె ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాలను స్పష్టం చేయాలని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లిఖార్జున్ గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గడ్డమీది క్రిష్ణా గౌడ్, పట్లూరి రాజు న్యాయవాది జీవన్ రావు, మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మామిండ్ల ఆంజనేయులు, మ్యాదరి దీపక్ కుమార్, సాయి, జుబేర్ అహ్మద్, మాయా గంగమణి మల్లేశం, రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ చరితతో పాటు మెదక్, రామాయంపేట, హవేలీ ఘన్‌పూర్, పాపన్నపేట, నిజాంపేట, శంకరంపేట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# హైకోర్టులో స్టే కారణంగానే పథకాల అమలులో జాప్యం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్



**రాయికల్, ఆగస్టు 17(ప్రజావాణి):**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాలు చేస్తూ అడ్వకేట్ విజయ్ గోపాల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో చెక్కుల పంపిణీలో జాప్యం ఏర్పడిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు.సోమవారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన నిరుపేద ఆడబిడ్డల కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టులో పిటిషన్ ఉండటంతో జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బీఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక ఉనికి కోసమే నిరసనలు చేస్తున్నారని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళు ,, పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కానీ 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో భర్త మృతి చెందితే భార్యకు వితంతు పెన్షన్ మాత్రమే వచ్చేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం 7 రకాల పెన్షన్లకు దరఖాస్తుల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రజలు సంతోషంగా పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, వారిని తప్పుదోవ పట్టించేందుకే నిరసనలు చేస్తున్నారని ప్రశ్నించారు.అర్హులైన వారు ఈపాస్ ద్వారా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు చేసుకుంటున్నారని, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారని పథకం అమలు ఎక్కడా ఆగలేదన్నారు. బీడీ కార్మికుల పెన్షన్ కోసం లేబర్ అధికారుల ద్వారా ప్రభుత్వం సర్వే చేపట్టిందని తెలిపారు.ఈ పథకాలపై దాఖలైన పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉండగా తదుపరి విచారణను సెప్టెంబర్ 9కు వాయిదా వేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు, సుధావేణి మురళి, అల్లే పురుషోత్తం, సుదర్శన్, ముక్కెర ప్రసాద్, అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యులు

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు
- మెదక్ సీమ ముద్దుబిడ్డకు
- ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు --

**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 17** మండల కేంద్రాల్లో కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యులు, మెతుకుసీమ ముద్దుబిడ్డ శ్రీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు:
మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బట్టి జగపతి, ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శేరి సుభాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువ.నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రపురి కాలనీలో అభిమానుల సందడి:
మెదక్ పట్టణంలోని ఇంద్రపురి కాలనీ 5వ వార్డులో కాలనీ ప్రెసిడెంట్ గోపాల్ రావు ఆధ్వర్యంలో శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాలనీ వాసులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

హావేలి ఘనపూర్‌లో పండుగ వాతావరణం:
హావేలి ఘనపూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ.ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శేరి సుభాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల సందడితో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

రామాయంపేటలో ఘనంగా జన్మదిన వేడుకలు:
రామాయంపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ.ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి.శుభాకాంక్షలు తెలిపారు.

వనదుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు:
పాపన్నపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నశంకరంపేటలో నాయకులు, కార్యకర్తల సందడి:
చిన్న శంకరంపేట మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శేరి సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో అన్నదానం:
మెదక్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో శేరి సుభాష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన





కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులు, ఇతరులకు అన్నదానం చేశారు.

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆయనపై నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఉన్న ప్రత్యేకమైన అభిమానం, ఆత్మీయ అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ శేరి సుభాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం నిరసన ధర్నా

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు నామిరెడ్డి కర్ణాకర్ రెడ్డి

**ప్రజావాణి వేములపల్లి అక్టోబర్17**తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయి. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలకు మోక్షం పలికే విధంగా వ్యవహరిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందకుండా చేస్తున్న తీరును నిరసిస్తూ వేములపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట టీఆర్ఎస్ సర్పంచులు మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు మండల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం తాసిల్దార్ హేమలతను కలిసి వినతిపత్రం అందజేసి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను



వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఒంటరి మహిళ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే మహిళలకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా జారీ చేయాలని, అర్హత కలిగిన మహిళలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయకుండా, వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ప్రజా సంక్షేమం కోసం టీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్, సర్పంచ్ పెద్దపంగా సైదులు, రావులపెంట సర్పంచ్ చందన బోయిన చంద్రయ్య, మాజీ సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పాల్వాయి శంకర్, రాష్ట్ర నాయకులు కట్ట మల్లేష్ గౌడ్, గురు రావు, శ్రీరామ్ రెడ్డి, జావిద్, గడ్డం వెంకన్న, ఎల్లయ్య, పుట్టల సైదులు, పౌలు, సుధీర్, బోయ సైదులు, అశోక్, చంటి ఉగ్గే మునీశ్వర్, సంపత్, చందు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

- డిప్లమా కోర్సులను ఐటి ఐ-ఏటీసీ లతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి
- ఎస్ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా కమిటీ

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 17:**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై కొంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో తీసుకువస్తున్న విధానాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటిఐ --ఏటీసీ లతో అనుసంధానం చేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని,దాని ప్రమాణాలను మరింత పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదని వారు అన్నారు.ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు



తీసుకువచ్చి సబిటెట్ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఎన్ఇపి - 2020ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని ఎస్ ఫ్ ఐ నాయకులు స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజనీరింగ్ విద్య మరియు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జీవో నం. 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల ఖాళీల భర్తీ మరియు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు.పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యకు అనుసంధానిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లమా విద్యను డీగ్రేడ్ చేసే విధానాలను తీసుకురావడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ ఫ్ ఐ,వికారాబాద్ జిల్లా కమిటీ పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని ఎస్ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ,జిల్లా కమిటీ సభ్యులు అనిల్, పాండు,సాత్విక్,సాయి,పునీత్ గౌడ్ ,వర్ష భవన్ శ్రీ తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్‌లో నూతన PVK మొబైల్ షాప్ ప్రారంభించిన

- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్
- మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 17మిర్యాలగూడ:**పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో పీవీకే (గ్రాంఖ) అధినేత పొట్టిపాక విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన నూతన మొబైల్ షాప్‌ను సోమవారం వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో యువత ముందుండటం అభినందనీయమని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పొట్టిపాక విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు చిరుమర్తి కృష్ణయ్య వేణు గోపాల్ రెడ్డి, నర్సి రెడ్డి,తలకొప్పుల సైదులు వాసంతు కొమ్ము దాసు కలకొండ హరీష్ బొంగర్ల వినోద్ అశోక్ నాయక్, కలకొండ శివ, శివ శంకర్, లక్ష్మణ్, శ్రీహరి, బిక్షం, వాసు తదితరులు పాల్గొన్నారు





# రాయికల్ ప్రజావాణికి 42 వినతులు పంచాయతీరాజ్ శాఖకు అత్యధికం



**రాయికల్, ఆగస్టు 17(ప్రజావాణి)**:ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రాయికల్ మండలంలో మంచి స్పందన లభించింది.సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై మొత్తం 42 దరఖాస్తులు అందినట్లు ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో బింగి చిరంజీవి తెలిపారు.ఈ ప్రజావాణిలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు,సామాజిక భద్రతా పెన్షన్లు, భూ రికార్డుల సవరణ, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు, విద్యుత్ సమస్యలు, ఒంటరి మహిళ ధ్రువపత్రాలు,మున్సిపల్ సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చాయి.శాఖల వారీగా చూస్తే,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 23 దరఖాస్తులతో అత్యధికంగా వచ్చాయి.రెవెన్యూ శాఖకు 6, మున్సిపల్ శాఖకు 5, టీజీఎన్‌పీడీసీఎల్ కు 4 దరఖాస్తులు అందాయి.గృహ నిర్మాణ శాఖకు 1, రోడ్లు-భవనాల శాఖకు 1, రోడ్డు రవాణా శాఖకు 1, ఆర్టీసీ శాఖకు 1 చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వివరించారు.అందిన అన్ని వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ నిరసన

**ప్రజావాణి ఆగస్టు 17** కమలాపూర్ మండల్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ నాయకులు సోమవారం కమలాపూర్ మండల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్ల కార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మరపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో అండగా నిలిచేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు తోలుతా 50 వేల నుంచి ప్రారంభమైన ఆర్థిక సహాయాన్ని లక్ష 116 లకు పెంచి పేద కుటుంబాల కళ్ళలో ఆనందం నింపాడని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద లక్షల పదహారులతో పాటు తులం బంగారం అందజేస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించి పథకాలను పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు పేదల సంక్షేమని దృష్టిలో పెట్టుకొని పదాకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు అనంతరం బిఆర్ఎస్ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పెరాల సంపదరావు తక్కలవెల్లి సత్యనారాయణ రావు ఇంద్రసేనారెడ్డి సర్పంచులు పురం అధ్యక్షుడు రాకేష్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కోతుల బెడద నివారించండి.

- ప్రజావాణిలో అధికారులకు చింతలపాలెం గ్రామస్తుల వినతి
- భయాందోళనలో చిన్నారులు, వృద్ధులు



**చింతలపాలెం, ఆగస్టు 17 ( ప్రజావాణి):** గ్రామంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న కోతుల బెడదను అరికట్టి, ప్రజలకు తగిన రక్షణ కల్పించాలని కోరుతూ చింతలపాలెం గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్, సంజీవరెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.ఇళ్లపై దాడులు.. వణికిపోతున్న జనం గ్రామంలో కోతుల గుంపులు విచ్చలవిడిగా తిరుగుతూ ఇళ్లలోకి చొరబడుతున్నాయని వారు పేర్కొన్నారు. వంటగదుల్లోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా, గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వీధుల్లోకి రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు.తక్షణ చర్యలు చేపట్టాలికోతుల దాడిలో ఎవరికైనా ప్రాణాపాయం లేదా గాయాలు కాకముందే సంబంధిత అటవీ, పంచాయతీ శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరారు. ప్రత్యేక బృందాలతో కోతులను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించేలా శాశ్వత పరిష్కారం చూపి, గ్రామస్తులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో నాగులపంచమి వేడుకలు

- పుట్టల్లో పాలు పోసి నాగదేవతలను పూజించిన భక్తులు





**రాయికల్, ఆగస్టు 17 (ప్రజావాణి):** రాయికల్ మండల వ్యాప్తంగా నాగులపంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని గుడికోట ఆలయం, శివాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు పుట్టల్లో పాలు పోసి నాగదేవతలను పూజించి మొక్కులు చెల్లించుకున్నారు.కొత్తపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో నాగులపంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ వైదిక నిర్వహణలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చింతలపెల్లి విజయ - గంగారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.నాగులపంచమి సందర్భంగా రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని నాగదేవత ఆలయాలు,పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు నాగదేవతలను ప్రార్థించారు.కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున,ఎంపీడీవో బింగి చిరంజీవి,ఎంపీవో సుష్మా,జీపీవో దశకుమార్,ఈవో ఎం.విక్రమ్, ఆలయ చైర్మన్ దానవేని రాము, ధర్మకర్తలు పల్లపు వెంకటి, ముక్కెర ముత్యం,సత్యనారాయణరావు, సతన్న,కొత్తపేట సర్పంచ్ మీనుగు రాజగంగు -అంజయ్య, ఉప సర్పంచ్ తునికి రంజిత్, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేష్, మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం, మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్, పెడివెల్లి నడ్పి నర్సయ్య, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# 'డీజే'కు సర్పంచి నర్సింహ రూ.5000 వితరణ






**ప్రజావాణి,నెల్లికుదురు:** గిరిజన సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ పండుగ లో మహిళలు ఆట,పాట ప్రదర్శనకు డీజే కొనుగోలు కోసం మండలంలోని కాస్య తండా సర్పంచి బోడ నర్సింహ నాయక్ సంధ్య తండ మహిళలకు రూ.5,000లు ఆర్థిక సహాయం అందజేశారు. నెల్లికుదురు మండలంలోని సంధ్యా తండ తీజ్ ఉత్సవాలకు సర్పంచ్ నర్సింహ నాయక్ సోమవారం హాజరయ్యారు. తీజ్ వేడుకలో తండావాసులతో కలిసి పాల్గొన్నారు.తండా మహిళలకు అన్ని వర్గాల వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగ లంబాడీల సంస్కృతిని ప్రతిభంబించి ప్రపంచానికి చాటి చెబుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి సోమ్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీను,మోహన్,హరి,రాజేష్,నవీన్ తండావాసులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కొలువుదీరిన 'ప్రజావాణి' తొలిరోజే విశేష స్పందన!

- ఇకపై ప్రతి సోమవారం అర్జీల స్వీకరణ.
- చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్.
- తొలిరోజు 7 వినతులు.. హాజరైన 18 మంది అధికారులు.





**చెన్నారావుపేట ఆగస్టు 17 ప్రజావాణి** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో తొలిసారిగా నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ ఎంపీడీవో కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూరం వెళ్లకుండా, ఇకపై ప్రతి సోమవారం మండల కేంద్రంలోనే 'ప్రజావాణి' అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల కేంద్రంలోని బాధితులు తమ అర్జీలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.మండల స్థాయికి చెందిన 18 మంది అధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణం దరఖాస్తులు మూడు, రెవెన్యూ శాఖ దరఖాస్తులు మూడు, పింఛన్ దరఖాస్తు ఒకటి,మొత్తం 7 ఫిర్యాదులు వచ్చాయి.?స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో ప్రజావాణి ప్రారంభం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాబు



**ప్రజావాణి ఆగస్టు 17** కమలాపూర్ మండల్ ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళు ృ ఎందుకు కమలాపూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 45 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో గుండె బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తామని ప్రజలు ఎంపీడీవో ఆఫీసులో నేరుగా దరఖాస్తు ఇవ్వొచ్చని సంబంధిత అధికారులకు తమ ముందే ఇస్తామని మండలంలోని అన్ని శాఖల అధికారులు ఇక్కడే ఉంటారని తెలిపారు మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోవాలని ఎంపీడీవో గుండె బాబు సూచించారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు

# కెసిఆర్ ఫ్యామిలీ జస్టిస్ చేస్తే నేను సోషల్ జస్టిస్ చేశాను అంటున్న రేవంత్ రెడ్డి మాటలు హాస్యాస్పదం

- ముకుంద నాగేశ్వర్,రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 17:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలైనా బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన కామారెడ్డి బిసి డిక్లరేషన్ లోని అంశాలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం సామాజిక న్యాయం ఎలా అవుతుంది.వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 30 శాతం జనాభా ఉన్న కొడంగల్లో మీ గెలుపుకు కారణమైన ముదిరాజులకు ఇచ్చిన హామీ గో. నెం 15 ముదిరాజులను బీసీ డీ గ్రూపు నుండి బీసీ-ఏకు మారుస్తామన్న కామారెడ్డి డిక్లరేషన్ లోని మీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం సామాజిక న్యాయమవుతుందా.రాష్ట్రంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తే సామాజిక న్యాయం అవుతుంది కానీ ఇప్పటివరకు మీరు కేటాయించిన జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన పదవులలో న్యాయమైన వాటా ఇవ్వకపోవడం సామాజిక న్యాయమవుతుందా వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ ఎమ్మెల్యే ఎస్సీ రిజర్వుడు స్థానం పోను మిగిలిన పరిగి, కొడంగల్, తాండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా,ఎమ్మెల్సీగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా మీ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తులే ఉన్నారు వికారాబాద్ జిల్లాలో ఒక్క బీసీ కైనా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశాన్ని కల్పించకపోవడం సామాజిక న్యాయం అంటారా పరిగి నియోజకవర్గంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవులలో ఐదు మండలాలలో ఐదు పదవుల్లో ఒక్క పదవి కూడా బీసీకి ఇవ్వకపోవడం సామాజిక న్యాయం అవుతుందా ఎన్నికల్లో మీ పార్టీతో పొత్తు పెట్టుకున్న కోదండరాం రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం సామాజిక న్యాయం అంటున్న మీ వ్యాఖ్యలు హాస్యాస్పదం ప్రభుత్వానికి మిగిలి ఉన్న 28 నెలల కాలానికయినా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేయడంతో పాటు బీసీలకు జనాభా ప్రాతిపదికన మండలం నుంచి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు, బీసీలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు అవకాశాలు కల్పించకపోతే గత ఎన్నికలలో ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించని టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన విధంగానే కాంగ్రెస్ పార్టీకి కూడా రాబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పే పరిస్థితి రాకుండా జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని కోరుతున్నాం.

# మైసా గౌడ్ కూతురు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన. స్నేహితులు.



**నస్రుల్లాబాద్ ఆగస్ట్ 17 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో సోమవారం డి మైసా గౌడ్ కూతురు (చిన్నారికి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు వేడుకలు ఘనంగా సాగాయి చిన్నారి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా స్నేహితులు తీసుకువచ్చిన కేకులను కట్ చేయించి చిన్నారికి తినిపించారు శాలువా కప్పి బొకేలు జ్ఞాపకాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్, గణేష్, ప్రకాష్, లింగం గౌడ్, జగదీశ్వర్, సుంచు సాయిలు, నర్సింలు గౌడ్, కూని సాయ గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, అభిమానులు, స్నేహితులు చిన్నారికే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

- అన్ని సంఘాలను కలుపుకొని సమ్మె
- ఎస్సిడబ్ల్యూయు (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**మన ప్రజావాణి మందమర్రి ఆగస్టు 17** సింగరేణి కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సమ్మెకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఏరియాలోని కేకే ఓసిపి లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డు నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ,ప్రధానంగా సింగరేణిలో 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని, ఈ సమ్మె నోటీసుపై అనేక సార్లు ఆర్ఎల్సి సమక్షంలో చర్చలు జరిగాయని, ఆగస్టు 21న ఆర్ఎల్సి వద్ద చర్చలు జరుగుతాయని, ఈసమావేశంలో చర్చలు ఫలిస్తే సరే అని, లేదంటే ఫెయిల్యూర్ రిపోర్ట్ తీసుకొని అన్ని సంఘాలను కలుపుకొని సమ్మె తేదీ ప్రకటన చేసి, సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు పెర్క్స్ పై ఐటి రద్దు చేయాలని, కార్మికుల సొంతింటి కలకు సాకారం చేయాలని, మారు పేర్లు సరిచేయాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాల్లో నుండి 40 శాతం వాటా కార్మికులకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సింగరేణికి రావలసిన 56 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని, మెడికల్ బోర్డు నిర్వహించి, కారుణ్య నియామకాలను చేపట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 12వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సమ్మె నోటీసులో మెడికల్ బోర్డు నిర్వహించాలని పెట్టడం వల్లనే యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించడానికి ఒప్పుకుందని తెలిపారు. గత కొంతకాలంగా ఏరియాలోని కేకే ఓసిపి, ఆర్కేపి సిహెచ్పి కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించకుండా యాజమాన్యం ఇబ్బంది పెట్టిందని, కార్పొరేట్ స్థాయిలో చర్చల అనంతరం మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈ రెండు డిపార్ట్మెంట్లకు హెచ్ఆర్ఏ వర్తిస్తుందని స్పష్టత వచ్చిందని, ఇది ఏఐటియుసి పోరాట ఫలితం, కార్మికుల విజయమన్నారు. సింగరేణికి గత 15 సంవత్సరాలుగా కొత్త గనులు రాకపోవడం వల్ల కార్మికులు, వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారని, ఏఐటీయూసీ పోరాట ఫలితంగా తాడిచర్ల-2, మణుగూరు డిప్ సైడ్ ఓపెన్ కాస్ట్ లు సింగరేణికి రావడం వల్ల ఊరట కలిగిందని తెలిపారు. అదేవిధంగా గోలేటి, శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్, కేకే-6 గని, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ లు సైతం సింగరేణికి వస్తే ఈప్రాంతంలో పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 12వ వేజ్ బోర్డును ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. 51శాతం ఓటింగ్ ఉంటేనే వేజ్ బోర్డులో మాట్లాడే అర్హత అనే నిబంధనను వ్యతిరేకిస్తూ, తక్షణమే వేతన కమిటీని ఏర్పాటు చేసి, ధరలకు అనుగుణంగా మెరుగైన జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, నాయకులు గోపతి సత్యనారాయణ, ఎగ్గేటి రాజేశ్వరావు, పెద్దపెల్లి బాలయ్య, టేకుమట్ల తిరుపతి, రాజేష్ కుమార్ యాదవ్, కేకే ఓసిపి పిట్ కార్యదర్శి మల్రి కుమారస్వామి, పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు, ముద్దసాని కోటయ్య, పల్లె మల్లేష్, తోట శ్రీనివాస్, సారయ్య, తిరుపతి, మహిళా విభాగం వైజయంతి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెట్టి మల్లయ్య లు పాల్గొన్నారు.

# కమలాపూర్ ఎం ఆర్ ఓ కార్యాలయంలో సర్వర్ డౌన్ ప్రజలకు అరిగోసలు




**ప్రజావాణి ఆగస్టు 17** కమలాపురం మండల్ రెవెన్యూ కార్యాలయంలో సర్వర్ డౌన్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మీసేవ ఆధారిత సేవలతో పాటు రెవెన్యూ సంబంధిత ఫైల్ సైతం ముందుకు కదలని పరిస్థితి నెలకొంది ముఖ్యంగా జనరల్ క్యాస్ట్ ఇన్కమ్ తదితర సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం ఆ తర్వాత ఆదివారం సెలవు కావడంతో సోమవారం తమ పనులు పూర్తయితాయా అనే ఆశతో పలువురు దరఖాస్తుదారులు మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు అయితే సర్వర్ పనిచేయలేకపోవడంతో దరఖాస్తులు ఫైలు ప్రక్రియ ముందుకు సాగపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది సర్వర్ సమస్య తమ పరిధిలో లేదని ప్రభుత్వ స్థాయిలో సాంకేతిక సమస్య ఏర్పడిందని అధికారులు దరఖాస్తుదారులకు చెబుతున్నట్టు సమాచారం మా చేతుల్లో ఏమీ లేదు సర్వర్ పని చేసిన తర్వాతే ప్రక్రియ కొనసాగుతుంది అంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారని పాలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దూర ప్రాంతాల నుంచి ప్రయాణించి కార్యాలయానికి వచ్చిన ప్రజలు సర్వ సమస్య కారణంగా తమ పనులు పూర్తి కాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. ఉన్నతాధికారులకు స్పందించి సర్వ సమస్యను స్వార్థ గదిన పరిష్కరించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులు రెవెన్యూ ఫైల్ ను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# పేదలకు పట్టాలు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదు

- అడ్డకొండ భూములు పేదలకు పంచే వరకు పోరాటం ఆగదు
- ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం. డిమాండ్





**పలాస ప్రజావాణి ప్రతినిధి** గత మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మల్లిసాల అడ్డకొండ భూములపై తమకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కాకినాడజిల్లా ,జగ్గంపేట మండలం, మల్లిసాల, గోపాలపురం గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, బిసి, ఇతర నిరుపేదలు సోమవారం నాడు పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసన ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ మల్లిసాల అడ్డ కొండ భూములపై గత మూడు దశాబ్దాలుగా మల్లిసాల ,గోపాలపురం గ్రామాలకు చెందిన ఎస్సీ, బీసీ,ఎస్టీ మరియు ఇతర నిరుపేదలు అనేకమంది పోరాడుతున్నారని, అనేక వేయ ప్రయాసలతో 30 ఏళ్ల క్రితం భూమి చదును చేసి మామిడి, జీడి మామిడి మొక్కలను నాటి, భూస్వాముల గుండాల దాడులను, పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొని పోరాడారన్నారు. అధికారుల సహకారంతో భూస్వాములు కోర్టుకు వెళ్లిన కోర్టు భూస్వాములకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిందన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిపక్షంలో ఉండగా పోరాటంలో ఉన్న ప్రజలందరికీ కష్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొని పోరాడుతున్నటువంటి ప్రజలకు పట్టాలు ఇవ్వకుండా, ఇండస్ట్రియల్ పార్క్ పెడతామని అనడం దారుణం అన్నారు. గత మామిడికాయ సీజన్లో రైతులు మామిడికాయ కోసుకుంటుంటే అధికారులు జోక్యం చేసుకుని ఆ భూములను సర్వే చేయించి పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కానీ హామీ అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జ్యోతుల నెహ్రూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారి విచారణ చేపట్టి మూడు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పోరాడుతున్న మల్లిసాల, గోపాలపురం గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ ఎస్టీ ఇతర పేదలకు ఆ భూములను పంచాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడికి సత్యం, కుంచె అంజిబాబు, పి.డి.ఎస్.యు(వి)రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కె రామలింగేశ్వరరావు, వెల్లె సత్తిబాబు, జాను, గ్రామ కమిటీ నాయకులు బోడకుర్తి అబ్బులు, పోసమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

# 96 పర్సంటైల్‌తో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన మల్లెల శివ సేతన



**బీర్కూర్:** కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష (CUET)లో ప్రతిభ కనబరిచి మల్లెల శివ సేతన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సులో హిస్టరీ విభాగానికి సీటు సాధించారు. దేశవ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా, శివ సేతన 96 పర్సంటైల్ సాధించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు.సివిల్స్ పరీక్షకు సిద్ధమై భవిష్యత్తులో ఐఏఎస్ అధికారి కావాలనే లక్ష్యంతో శివ సేతన మూడు నెలల పాటు జఖజు ప్రవేశ పరీక్షకు ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. పట్టుదల, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాన్ని సాధించారు.తన లక్ష్యం ఐఏఎస్ సాధించడమేనని శివ సేతన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో హిస్టరీలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ పూర్తి చేసి, భవిష్యత్తులో సివిల్స్‌కు మరింత సమర్థవంతంగా సిద్ధమవుతానని పేర్కొన్నారు.శివ సేతన తల్లిదండ్రులు ఇద్దరూ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. శివ సేతన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

# జేన్ జి ఉద్యమ. కారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి.

- నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి..
- నిరుద్యగి భృతి హామీ అమలు చేయాలి
- శ్రీకాకుళం జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలి..
- పంటలకు ఇన్సూరెన్స్ లు ప్రభుత్వమే భరించాలి.
- శ్రీకాకుళం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి
- సిపిఐ యం యల్ లిబరేషన్. సీపీఐ ఎంఎల్ జనశక్తి, ఎఐకేయం, ఎఐసిసిటియుఐప్వా,అయార్లా డిమాండ్..







**పలాస ప్రజావాణి ప్రతినిధి** జేన్ జి ఉద్యమ కారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి, అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ విప్లవ వామపక్ష్ పార్టీలు నిరసన వ్యక్తం చేశారు. సోమవారము పలాసా రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద సిపిఐ యం యల్ లిబరేషన్, రైతు,కార్మిక, మహిళా సంఘాలు అధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు,తామాడ సన్యాసిరావు,మద్దిల రామారావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలింబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.వీళ్ళ ప్రభావం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలు అద్దం పడుతు న్నాయి.. కేంద్రం లో మోదీ ప్రభుత్వం వలన ఉద్యోగాలు లేక దేశం లో నిరుద్యోగుల శాతం పెరిగిపోయి దాని పర్యావసనమే ఈ దేశంలో జరుగుతున్న జెన్ జీ ఉద్యమాలని తెలిపారు..

# అర్వణపల్లిలో 'పెద్ద పులి' కలకలం!

- పొలంలో ప్రత్యక్షంగా చూసిన రైతు కుమార్.
- వణికిపోతున్న కేసముద్రం మండలం.. నిలిచిపోయిన పొలం పనులు.
- అటవీ శాఖ తక్షణమే స్పందించాలని గ్రామస్తుల డిమాండ్.



**కేసముద్రం ఆగష్టు 17,ప్రజావాణి.**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్వణపల్లి గ్రామంలో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన రైతు గండికోట కుమార్ సోమవారం సాయంత్రం తన పొలం వద్దకు కుక్కను విప్పడానికి వెళ్లగా, పొదల్లో పులి ప్రత్యక్షంగా కనిపించడంతో కుక్కను తీసుకొని బావిలోకి భయంతో పరుగులు తీశారు. ప్రాణాలు దక్కించుకొని ఈ సమాచారం క్షణాల్లో ఊరంతా పాకడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పులి భయంతో రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్లడానికి సాహసించడం లేదు. గొర్రెల కాపరులు మేతకు వెళ్లడం నిలిపివేశారు. గతంలో చెరువులో మొసలి ఉందని చెప్పిన వ్యక్తి కూడా అతనే, ఫారెస్ట్ ఆఫీసర్ కి మొసలి పట్టించి వ్యక్తి కుమార్. ఫారెస్ట్ ఆఫీసుకు ఇన్ఫర్మేషన్ ఇచ్చి త్వరగా అధికారులు స్పందించి పులిని పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యాభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి పల్లె ఉమా సేవలు మరువలేనివి

- పల్లె ఉమా వ్యక్తి కాదు... ఒక శక్తి
- జయంతి సందర్భంగా పల్లె ఉమా ఘాట్ వద్ద పల్లె కుటుంబ సభ్యుల ఘన నివాళులు





**అనంతపురం బ్యూరో ఆగస్టు 17 ప్రజా వాణి** ప్రజా సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం పల్లె ఉమా గారి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పల్లె ఉమా ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని కొనియాడారు.పల్లె ఉమా జయంతి సందర్భంగా సోమవారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కీ శే.పల్లె ఉమా ఘాట్ వద్ద పల్లె కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్య రాణి, మనుమడు వియాన్, మనుమరాలు వన్షా తదితరులు పల్లె ఉమా ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి ఆమె సేవలను స్మరించుకున్నారు.అనంతరం పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని అనంతపురం ఆలమూరు రోడ్డులోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి పల్లె కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాళ్లు సుబ్బారావు, మన్మథేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, సంతోష్ కుమార్ రెడ్డి, నటశేఖర్ , వైభవ్ ,రఘు ,మనోహర్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లె ఉమా విద్యారంగానికి అందించిన సేవలను, సమాజ సేవ పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని పలువురు స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ విద్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పల్లె కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు గీత కార్మికులు భారీగా తరలిరావాలి

- భూషనవేన రమేష్ గౌడ సంగం జిల్లా అధ్యక్షుడు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 17**పెద్దపల్లి: హైదరాబాద్‌లో రేపు జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి గీత కార్మికులు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆల్ ఇండియా గౌడ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూషణ వేణి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.జిల్లాలోని ప్రతి గీత కార్మిక సొసైటీ నుంచి అధ్యక్షులతో పాటు తొమ్మిది మంది డైరెక్టర్లు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు హాజరుకానున్నారని రమేష్ గౌడ్ తెలిపారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్పూర్తిగా తీసుకుని గీత కార్మికుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కరం కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుంచి గీత కార్మిక సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బీసీ హాస్టళ్ల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

- తక్కువ మంది విద్యార్థులు ఉన్న హాస్టళ్లను అవసరమున్న ప్రాంతాలకు అనుసంధానం చేయాలి
- 8, 9, 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నీట్, ఐఐటీ తరహా ఆన్‌లైన్ కోచింగ్ ఇస్తే ఎంతో మేలు.
- అర్ధాంతరంగా ఆగిన బుక్కపట్నం ఎంజేపీ పాఠశాల నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేయాలి
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 17 మన ప్రజా వాణి** బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి, వారికి మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.బీసీ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే అవకాశాలను పరిశీలించాలనీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. విజయవాడ లోని అమరావతిలో జరుగుతున్న 16 వ శాసన సభ సమావేశాల సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సత్యసాయి జిల్లా లో బీసీ సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ద్వారా అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. బీసీ విద్యార్థుల డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వసతి సౌకర్యాల కొరత ఉన్న నేపథ్యంలో, తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న బీసీ హాస్టళ్లను అవసరమున్న ప్రాంతాలకు అనుసంధానం చేసి బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.అలాగే మనబడి మన భవిష్యత్తు పథకం కింద 2014 -2019 హయంలో అప్పటి టిడిపి ప్రభుత్వంలో సుమారు రూ.75 లక్షలతో బుక్కపట్నంలో ఎంజేపీ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిధులు ఇవ్వక అది అర్ధంతరంగా ఆగిపోయిందని గుర్తు చేశారు . అయితే పెరిగిన అంచనాల ప్రకారం ఆ పాఠశాలను పూర్తి చేసేందుకు అవసరమైన రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా బీసీ బాలికల వసతి గృహాల్లో శానిటరీ న్యాపికిన్స్ డిస్పోజల్స్ కోసం ఇన్సూర్యరేటర్ ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా అని అసెంబ్లీ ద్వారా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత మంత్రిని కోరారు.బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి, పోటీ పరీక్షల శిక్షణ అందించడం ద్వారా వారు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# కొత్తగూడ మండలంలో ఘనంగా 'ప్రజావాణి

- హాజరైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 17. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం ప్రజల సమస్యల పరిష్కార మే లక్ష్యంగా 'ప్రజావాణి' కార్యక్రమం అత్యంత వైభవం గా, సమస్యల స్పందనల నడుమ నిర్వహించబడింది.ఈ ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె స్వయం గా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల మండల స్థాయి అధికారుల తో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కారం చూపాలని అధికారులకు దశ-దిశ నిర్దేశం చేశారు. ప్రజలకు కీలక పిలుపు: కొత్తగూడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించే ఈ ప్రజావాణి సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్యుత్ అలాగే ఇతర సంక్షేమ శాఖలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే, ప్రజలు నేరుగా సంబంధిత అధికారులకు విన్నవించుకుని పరిష్కారం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నింగి నంటుతున్న నిత్యావసర సరుకులు ధరలు..

- ఏమి కొనేటట్లు ఉంది. ఏమీ తినేటట్లు ఉంది..
- ధరలు ఇట్లా పెరిగిపోతే బ్రతికేది ఎలా?







**పలాస ప్రజావాణి ప్రతినిధి** పాలుకులు మారుతున్నారు.. అందరికీ న్యాయము చేస్తామనిహామీలు ఇచ్చారు. ధరలు తగ్గిస్తామని గొప్పలు చెప్పారు . అందుకు కూటమి సర్కారు అధికారము ఇచ్చారు. కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్ల పాటు దాటిన ధరలు తగ్గలేదు అలాగే ఇచ్చిన హామీలు అమలు జరగా లేదని పలువురు పేర్కొంటున్నారు. నిత్యావసర సరుకులు నింగిలో ఉన్నాయని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య మధ్య తరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. ధరలు నియంత్రించడం కోసం ధరల పర్యవేక్షణ కమిటీ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదనీ విమర్శలు. ఉన్నాయి. బయటి మార్కెట్లో బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ నేపథ్యంలో కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించి నియంత్రణపై దృష్టి సారించాల్సి ఉన్నా చర్యలు శూన్యమయ్యాయి.

ప్రజలపై ఆర్థికభారం

నిత్యావసర ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ధరల పర్యవేక్షణ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకమారు సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్న ప్పటికీ నియంత్రణ లేకుండా పోయింది. కమిటీ గురించి ఎవరికీ పట్టింపు లేకుండా పోయింది. పెరుగుతున్న ధరలను నియంత్రించడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో కిలో టమాట ధరలు విపరీతంగా పెరిగాయి. పచ్చిమిర్చి ధర కూడా దాదాపుగా అదేతీరుగా ఉంది. దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో రూ. 80కి పైగానే పలుకుతోంది. బియ్యం క్వింటాలు ధర రూ. 6వేలు దాటుతోంది. ఇంతా ఉన్నా అధికార యంత్రాం గం ఏమాత్రం దృష్టి సారించక పోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి.ఈ ధరలు దాదాపు నెలన్నర రోజులుగా పెరుగుతున్నాయి. ధర లపై నియంత్రణ లేకపోవడం వల్ల వచ్చే రోజుల్లో మరింత పెరిగే అవకా శాలున్నట్లు వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. పప్పుల ధరలు సైతం మండి పోతున్నాయి.నిత్యావసర సరుకులు ధరలు పెరగడం తో సామాన్య, మద్య తరగతి వర్గాలు సరుకులు కొనుగోలుతో అర్థిక ఇబ్బందులు పడుతున్నారు.




# పట్టణంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్

- ఎస్ఐ, కానిస్టేబుల్ సహా అన్ని పోటీ పరీక్షలకు 60 రోజుల ఉచిత శిక్షణ
- స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్





**మన ప్రజావాణి మందమర్రి ఆగస్టు 17**పట్టణంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్, ఇతర అన్ని పోటీ పరీక్షల కోసం కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహణ కోసం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న షెడ్డు స్థలాన్ని సోమవారం మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు, ఇతర అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్-2, గ్రూప్-4, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు 60 రోజుల కాల వ్యవధితో పూర్తి ఉచితంగా కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతిభ ఉన్న విద్యార్థులకు సరైన శిక్షణ అందించి, ఉద్యోగాలు సాధించేలా చేయడమే ఈ కోచింగ్ సెంటర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. త్వరలోనే అడ్మిషన్లకు సంబంధించిన వివరాలు ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, నాయకులు గుడ్ల రమేష్, సునీల్, సాగర్, విజయ్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com